www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

సంపుటి:02 సంచిక:28, గురువారం, 16.11.2023



# 24 గంటల విద్యుత్ ఎక్కడొస్తుంది?

- లాగ్ బుక్ తీసుకొని సీఎం కేసీఆర్ చర్చకు రావాలి
- మేం 24 గంటల కరెంట్ ఇస్తాం
- పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,విశాలభారతి:**

తెలంగాణ సీఎం కేసీఆర్‌కు పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. కరెంటుపై చర్చకు తాను సిద్ధమని లాగ్ బుక్‌లతో కేసీఆర్ రావాలంటూ ఛాలెంజ్ విసిరారు. ఇద్దరూ పోటీ చేస్తున్న కామారెడ్డి చౌరాస్తాలోనే చర్చిద్దామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కచ్చితంగా పూర్తి స్థాయిలో 24 గంటల పాటు కరెంటు ఇస్తామని హామీ ఇచ్చారాయన.
తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం విద్యుత్ చుట్టూనే తిరుగుతోంది. ఎన్నికల ప్రచారంలో దీన్నే ప్రధాన అంశంగా చేసుకొని బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు. గతంలో తెలంగాణ పీసీసీ చీఫ్ చేసిన కామెంట్‌స్‌ను చూపిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు బీఆర్ఎస్ ప్రశ్నిస్తోంది. దీనిపై కాంగ్రెస్ నేతలు కూడా గట్టిగానే కౌంటర్ అటాక్ చేస్తున్నారు. జోరుగా నియోజకవర్గాలను చుట్టేస్తున్న బీఆర్ఎస్ అధ్యక్షుడు, సీఎం కేసీఆర్‌తోపాటు మిగతా బడా నేతలంతా కాంగ్రెస్‌ను టార్గెట్ చేస్తున్నారు. ప్రతి సభలో కరెంటు కావాలా కాంగ్రెస్ కావాలా అంటూ ప్రజల్లో అనుమానాలు రేకెత్తిస్తున్నారు. గతంలో పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డితోపాటు కర్ణాటకలో కాంగ్రెస్ నేతలు చేసిన కామెంట్‌స్‌ను ఉదాహరణగా చూపిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ చీకట్లు ఖాయమంటూ భయపెడుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు కాంగ్రెస్ పాలన గుర్తుకు తెచ్చుకోవాలంటూ వార్నింగ్ ఇస్తున్నారు. ఈ విమర్శలను ఎప్పటికప్పుడు కాంగ్రెస్ నేతలు తిప్పికొడుతున్నారు. అందులో భాగంగానే కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. 24 గంటల ఉచిత విద్యుత్ పై కామారెడ్డి చౌరస్తాలో చర్చిద్దాం రమ్మని పిలుపునిచ్చారు. 24గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు నిరూపిస్తే అటు కొడంగల్‌లో ఇటు కామారెడ్డిలో నామినేషన్ ఉపసంహరించుకుంటానంటూ ఛాలెంజ్ చేశారు. సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్ ఉపసంహరణకు టైం ఉందని ఈ లోపు కేసీఆర్ లాగ్ బుక్‌లతో రవాలాని అన్నారు.





పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఏం జరిగిందో.. యాభై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఏం జరిగిందో బేరీజు వేయాలని తెలంగాణ సీఎం కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా మనల్ని ఆంధ్రాలో కలిపితే 58 ఏండ్లు తెలంగాణ గోస పడ్డాం, 1969 ఉద్యమంలో 400 మందిని కాల్చివేశారని పేర్కొన్నారు. బోధన్ లో బుధవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఉద్యమ సమయంలో బోధన్ లో జరిగిన అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నాను, నాటి నుంచి నేటి వరకు తెలంగాణకు శత్రువే కాంగ్రెస్ పార్టీ అన్నారు.

# కాంగ్రెస్ గెలిస్తే.. రైతుబంధుకు రాంరాం

## దళితబంధుకు జై భీం

- మూడు గంటలు కరెంట్ ఇచ్చే సర్కారు కావాలా?
- కాంగ్రెస్ నేతలు తెలంగాణ ఇయ్యేలే.. కొట్లాడి గుంజుకున్నాం
- 1969 నుంచి తెలంగాణకు కాంగ్రెస్ శత్రువే .. ప్రజాఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్

**విశాలభారతి స్టేట్ బ్యూరో:**

2004 లో తెలంగాణ ఉద్యమాన్ని తీసుకొస్తే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రం ఇస్తమని చెప్పి పొత్తు పెట్టుకున్నది. కానీ ప్రభుత్వం ఏర్పడ్డాక ఓ ఏడాది అటూ ఇటూగా తెలంగాణ ఇవ్వాలె. కానీ 14 ఏండ్లు ప్రజల్ని ఎడిపించారని కేసీఆర్ చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇవ్వకుండా దోఖా చేసి, మోసం చేసి టీఆర్ఎస్ పార్టీని చీల్చాలని చూసిందని ఆరోపించారు. రాజీపడకుండా పులిలాగా కొట్లాడితే విధిలేని పరిస్థితుల్లో తెలంగాణ ఇచ్చిండ్రు. వందల మందిని పొట్టన పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చిందన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్ట్‌తో లక్ష్మి ఉండే జిల్లాగా నిజామాబాద్ జిల్లా ఉండేది. సమైక్య రాష్ట్రంలో నిజాం సాగర్ ప్రాజెక్ట్ ను ఎండబెట్టారు. సింగూరు నుంచి నీళ్లు రావాలని అనేక ఉద్యమాలు చేసిన రోజుల్ని గుర్తుచేసుకున్నారు. ఇప్పుడు ఏడాది పొడుగునా నిజాం సాగర్ నిండే ఉంటదని హామీనిచ్చారు.
బోధన్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుదర్శన్ రెడ్డి ఇరిగేషన్ మంత్రిగా ఉండి కూడా గతంలో చుక్కా నీళ్లు తేలేదు, ఒక్క పైసా కూడా తీసుకురాలేదన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా షకీల్ గెలిచిన తర్వాత 72 కోట్ల రూపాయలతో కాలువలను బాగు చేయించారు. షకీల్ కట్టించిన చెక్ డ్యామ్ లతో భూగర్భ జలాలు పెరిగాయి. రైతుల బతుకులు బాగుండాలని బీఆర్ఎస్ వ్యవసాయ స్థిరీకరణ చేసింది. నీటి తీరువా బకాయిలు మాఫీ చేసి, శాశ్వతంగా రద్దు చేశాం. పెట్టుబడి సాయంగా రైతు బంధును ఇస్తున్నాం, రైతు బీమాతో రైతుల కుటుంబాలకు భద్రతనిస్తున్నం అని కేసీఆర్ పేర్కొన్నారు.
గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలు పెట్టి ధాన్యం కొనుగోలు చేసి డబ్బులు ఇస్తున్నాం. కాంగ్రెస్ పాలనలో ఎప్పుడన్నా రైతు బంధు పదం విన్నమా? అని ప్రశ్నించారు. కర్ణాటక, మహారాష్ట్రలోనే కాదు ఒక్క తెలంగాణలో తప్ప.. దేశంలోనే రైతు బంధు లేదన్నారు. కాంగ్రెస్ జాతీయ నేత రాహుల్ గాంధీనే స్వయంగా వాళ్లు అధికారంలోకి వస్తే ధరణిని తీసి బంగాళాఖాతంలో వేస్తామంటున్నారని గుర్తుచేశారు. లంచం ఇవ్వకుండా రైతు బంధు, రైతు బీమా, పంట కొనుగోళ్ల డబ్బులు ధరణి ద్వారానే డైరెక్ట్ గా వస్తున్నాయని ప్రజలు గుర్తించాలన్నారు. కాంగ్రెస్ గెలిస్తే ధరణి బంగాళాఖాతానికి..

..మిగతా 2 లో




# బీజేపీకి బిగ్ షాక్

- పార్టీకి విజయశాంతి రాజీనామా
- కాంగ్రెస్ నుంచి పిలుపు.

**హైదరాబాద్,విశాలభారతి:**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ)కి మరో షాక్ తగిలింది. మహిళా నేత, సినీ నటి విజయశాంతి ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి పంపారు రాములమ్మ. కాగా కామారెడ్డిలో సీఎం కేసీఆర్ పై బిజెపి అభ్యర్థి అన్నారు... ఆ పార్టీ స్టార్ క్యాంపెయినర్ అన్నారు... ఇలా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజయశాంతి కీలక పాత్ర పోషించనున్నారంటూ రాజకీయ ప్రచారం జరిగింది. కానీ అటు అభ్యర్థిగానే కాదు ఇటు క్యాంపెయినర్ గానూ ఆమెకు అవకాశం దక్కకపోవడం పలు అనుమానాలకు దారితీసింది. బీజెపిలో తనకు తగిన ప్రాధాన్యత దక్కకపోవడంతో విజయశాంతి తీవ్ర అసంతృప్తితో ఉన్నారని...తన రాజకీయ భవిష్యత్ కోసం కీలక నిర్ణయం తీసుకున్నారంటూ ప్రచారం జోరందుకుంది. ప్రస్తుతం కాంగ్రెస్ లోకి వలసలు కొనసాగుతున్న నేపథ్యంలో విజయశాంతి కూడా బిజెపిని వీడతారని ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారానికి తాజాగా తెరదించారు విజయశాంతి.
తెలంగాణ మలి దశ ఉద్యమంలో విజయశాంతి పాల్గొన్నారు. తెలంగాణ వచ్చాక సొంతంగా పార్టీ కూడా నెలకొల్పారు. కానీ, ఆ తర్వాత ఆ పార్టీలోని అప్పటి టీఆర్ఎస్‌లో విలీనం చేశారు. ఆ తర్వాత పార్టీకి దూరమయ్యారు. అనంతరం, కాంగ్రెస్‌లోకి, ఆ తర్వాత బీజేపీలోకి విజయశాంతి మారారు. బీజేపీలో సుదీర్ఘకాలం నుంచే ఆమె కొనసాగుతున్నారు. బండి సంజయ్‌ను అధ్యక్షుడిగా తొలగించినప్పటి నుంచి ఆమె పార్టీలో అంటీముట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. పార్టీ కార్యక్రమాలకు డిస్టెన్స్

..మిగతా 2 లో



# పదోతరగతి వార్షిక పరీక్షల ఫీజు తేదీలు ఖరారు

..మిగతా 2 లో



# తెలంగాణ ఉద్యమ ఆకాంక్ష నెరవేరలే..

- పదేండ్ల కేసీఆర్‌పాలనలో అంతా ఆగమే..
- ప్రొఫెసర్‌హరగోపాల్ సీరియస్
- నిరుద్యోగ చైతన్య యాత్ర ప్రారంభం

..మిగతా 2 లో

# రమేష్ రెడ్డికి ఎంపీ టికెట్ హామీ

- నామినేషన్ ఉపసంహరించుకున్న పటేల్ రమేష్ రెడ్డి
- పలు చోట్ల వెనక్కి తగ్గిన కాంగ్రెస్ రెబెల్ అభ్యర్థులు
- పార్టీ అధిష్ఠానం బుజ్జగింపులు, హామీలతో నామినేషన్ల ఉపసంహరణ



..మిగతా 2 లో



# కేసీఆర్ నీ ఓటమి ఖాయం

- గజ్వేల్, కామారెడ్డిలోనూ ఓటమే..
- కేసీఆర్ ఎందుకు రెండు చోట్ల పోటీ చేస్తున్నాడు
- కామారెడ్డిలో కేసీఆర్ గెలుపుకోసం కాంగ్రెస్ పనిచేస్తోంది
- బీఆర్ఎస్ బెదిరింపు రాజకీయాలు
- బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి

**హైదరాబాద్,విశాలభారతి:**

సీఎం కేసీఆర్ ఈ ఎన్నికల్లో తన సొంత నియోజకవర్గమైన గజ్వేల్‌తో పాటు కామారెడ్డిలో కూడా పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. కేసీఆర్ రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేయడం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. కేసీఆర్ రెండు సెగ్మెంట్ల నుంచి పోటీ చేయడానికి కారణం ఏంటనే చర్చ జోరుగా జరుగుతోంది. గతంలోనూ ఎంపీ ఎన్నికల్లో రెండు చోట్ల నుంచి కేసీఆర్ పోటీ చేశారు. ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల్లో కూడా రెండు స్థానాల నుంచి బరిలోకి దిగడంపై ప్రతిపక్షాలు అనేక ఆరోపణలు చేస్తున్నాయి. గజ్వేల్‌లో కేసీఆర్‌పై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, అందుకే

..మిగతా 2 లో

# ఢిల్లీకి కిషన్ రెడ్డి

- బీజేపీ హైకమాండ్ నుంచి పిలుపు
- కీలక సమయంలో టూర్ పై ఆసక్తి
- పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్ కోసమేనన్న కేంద్ర మంత్రి

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అకస్మాత్తుగా ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం రసవత్తరంగా సాగుతున్న ఈ సమయంలో ఢిల్లీకి వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. ఆయన సడెన్ ఢిల్లీ టూర్ పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. హైకమాండ్‌నుంచి పిలుపు వచ్చిన మేరకు ఆయన హస్తినకు వెళ్తున్నారా? లేక ఇతర అంశాలపై హైకమాండ్ కు వివరించేందుకు వెళ్తున్నారా?

..మిగతా 2 లో

# కాంగ్రెస్ గెలిస్తే.. రైతుబంధుకు రాంరాం

**మొదటిపేజీ తరువాయి**

రైతులు అరేబియా సముద్రానికి చేరతారని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి రైతులకు 24 గంటల కరెంట్ వేస్ట్ అంటడు. 3 గంటలు చాలంటడు. మాజీ పీసీసీ చీఫ్ ఉత్తమ్ రైతు బంధు వేస్ట్ అనడం కరెక్టేనా అని ప్రశ్నించారు. షకీల్ ఎమ్మెల్యేగా గెలిస్తే రైతు బంధు రూ.16 వేలు అవుతది. కాంగ్రెస్ గెలిస్తే కరెంటు కాట కలుస్తది..రైతు బంధుకు రాంరాం అన్నారు.

ప్రధానమంత్రి మోదీ స్వరాష్ట్రం గుజరాత్ లో కూడా 24 గంటల కరెంటు లేదు. మేం 24 గంటలు కరెంట్ ఇస్తున్నాం. కేసీఆర్ 24 ఏండ్లాయె కొట్లాడబట్టి.. ఇంకెన్నాండ్లు కొట్లాడాలె.. జిందగీల నేనే కొట్లాడాల్నా? ఈసారి మీరే కొట్లాడాలే అని ప్రజలకు పిలుపునిచ్చారు. మంచిగున్న నిజాంసాగర్ ను ముంచిందే కాంగ్రెస్.. మళ్లీ నిజాంసాగర్ కు పూర్వ వైభవం తెచ్చింది బీఆర్ఎస్ అన్నారు. బీడీ కార్మికులకు పెన్షన్ ఇస్తున్న ఒక్క రాష్ట్రం తెలంగాణ. మైనార్టీల కోసం రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీలు పెట్టుకుని నాణ్యమైన విద్య. హిందూ, ముస్లిం, క్రైస్తవులందరం కలిసి మెలిసి ఉండి పండుగలు చేసుకుంటాం అన్నారు.

# రమేష్ రెడ్డి ఎంపీ టికెట్ హామీ

**సూర్యాపేట, విశాలభారతి:**

సూర్యాపేట అసెంబ్లీ స్థానానికి ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన పటేల్ రమేశ్‌రెడ్డి తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. కాంగ్రెస్ నుంచి బీఫాం దక్కకపోవడంతో ఆయన రెబెల్‌గా నామినేషన్ వేశారు. దాంతో దామోదర్‌రెడ్డి గెలుపు అవకాశాలను రమేశ్‌రెడ్డి ప్రభావితం చేస్తారనే ఉద్దేశంతో హస్తం పార్టీ రంగంలోకి దిగి బుజ్జగింపు ప్రయత్నాలు చేసింది. తొలుత పటేల్ రమేష్‌రెడ్డి ఇంటికి ఏఐసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి, రోహిత్ చౌదరి వెళ్లారు. ఈ క్రమంలో కొన్ని నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. నామినేషన్ ఉపసంహరించుకునేది లేదని, అవసరమైతే దామోదర్‌రెడ్డిని పోటీ నుంచి తప్పించాలని రమేశ్‌రెడ్డి వర్గీయులు డిమాండ్ చేశారు. చర్చలు జరుగుతున్న గది వైపు రాళ్లు విసిరారు. మల్లురవి, రోహిత్ చౌదరిలను బయటకు వెళ్లనివ్వకుండా తాళం వేసే ప్రయత్నం చేశారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేతలు కేసీ వేణుగోపాల్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రేవంత్‌రెడ్డితో మల్లు రవి, రోహిత్ చౌదరి చర్చించారు. అనంతరం రమేశ్‌రెడ్డికి ఎంపీ టికెట్ ఇస్తామని హామీ ఇచ్చారు. దాంతో ఆయన కాస్త చల్లబడ్డారు. నామినేషన్ ఉపసంహరణకు అంగీకరించారు. ఈ సందర్భంగా పటేల్ రమేశ్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కన్నీరుమున్నీరుగా విలపించారు. పార్టీ కోసమే తాను ఈ నిర్ణయం తీసుకుంటున్నానని ప్రకటించారు.

**తగ్గిన కాంగ్రెస్ రెబెల్ అభ్యర్థులు**

పార్టీ అధిష్ఠానం బుజ్జగింపులు, హామీలతో పలుచోట్ల కాంగ్రెస్ రెబెల్ అభ్యర్థులు వెనక్కి తగ్గారు. తాము వేసిన నామినేషన్లను ఉప సంహరించుకున్నారు. ఇతర అవకాశాలు కల్పిస్తామని పార్టీ ముఖ్య నేతలు స్పష్టమైన హామీ ఇవ్వడంతో సూర్యాపేటలో పటేల్ రమేశ్‌రెడ్డి, ఇబ్రహీంపట్నంలో దండెం రామిరెడ్డి, జుక్కల్‌లో గంగారం, బాన్సువాడలో బాలరాజు, డోర్నకల్‌లో నెహ్రూ నాయక్, వరంగల్ వెస్ట్‌లో జంగా రాఘవరెడ్డి నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీకి రెబల్స్ బెడద తప్పినట్లయింది. బుధవారంతో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసింది. నవంబర్ 30న పోలింగ్ జరగనుంది.

# పదోతరగతి వార్షిక పరీక్షల

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

పదో తరగతి, ఓఎస్ఎస్ సి , ఒకేషనల్ పబ్లిక్ పరీక్షలకు మార్చి 2024 లో హాజరయ్యే స్టూడెంట్ల పరీక్షా ఫీజు తేదీలను ఎస్ఎస్ సి బోర్డు డైరెక్టర్ బుధవారం వెల్లడించారు. ఎలాంటి లేట్‌ఫీజు లేకుండా డిసెంబర్ 24 వ తేదీలోగా ఫీజులు చెల్లించాలని తెలిపారు. డిసెంబర్ 5 నుంచి 8వ తేదీలోగా ప్రధాన ఉపాధ్యాయులు సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో నామినల్ రోల్స్ సమర్పించాలని పేర్కొన్నారు. 50 రూపాయల అదనపు రుసుముతో డిసెంబర్ 12, 13 తేదీలలో ఫీజును చెల్లించాలని తెలిపారు. 200 రూపాయాల అపరాధ రుసుముతో డిసెంబర్ 21 22వ తేదీల్లో, అలాగే 500 రూపాయలా అదనపు రుసుముతో వచ్చే ఏడాది జనవరి 3 , 4 వ తేదీలోగా చెల్లించిన అవకాశం కల్పించారు మిగతా వివరాలకు వెబ్సైట్ www.bse.telangana.gov.in లో మిగతా వివరాలు తెలుసుకోవాలని సూచించారు.



# తెలంగాణ ఉద్యమ ఆకాంక్ష నెరవేరలే..

- పదేండ్ల కేసీఆర్‌పాలనలో అంతా ఆగమే..
- ప్రొఫెసర్‌హరగోపాల్ సీరియస్
- నిరుద్యోగ చైతన్య యాత్ర ప్రారంభం

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణ ఉద్యమ ఆకాంక్ష ఇంకా నెరవేరలేదని ప్రొఫెసర్ హరగోపాల్ ఆందోళన వ్యక్తం చేశారు. పదేండ్రల కేసీఆర్‌పాలనలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆయన ధ్వజమెత్తారు. బుధవారం గన్ పార్క్ నుంచి నిరుద్యోగ చైతన్య బస్సు యాత్రను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఆశించిన స్థాయిలో ఉద్యోగ ప్రకటనలు వెలువడ లేదని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే విధంగా ఇప్పటివరకు నిర్వహించిన వివిధ పరీక్షల్లో కూడా అనేక అవకతవకలు జరిగాయని ప్రొఫెసర్ హరగోపాల్ మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వ పాలన చూస్తే షాకింగ్ లాగా ఉందని ఎద్దేవా చేశారు. విద్యార్థులు, నిరుద్యోగులు పల్లెల్లోకి వెళ్లి ప్రజలకి వాస్తవాలు తెలియజేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చినా నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికలు ప్రజాస్వామ్యంలో ఒక భాగం మాత్రమే అని గుర్తు చేశారు. నాంపల్లి లో ప్రారంభమైన యాత్ర రాత్రి కి పటాన్‌చెరువుకు చేరుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్, డాక్టర్ రియాజ్, ఓయూ ప్రొఫెసర్ విశ్వేశ్వర్ రావ్, మాసంపల్లి అరుణ్ కుమార్, సలీం, పాషా తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీకి బిగ్ షాక్

**మొదటిపేజీ తరువాయి**

మెయింటెయిన్ చేస్తున్నారు. ఇటీవలే పార్టీని లక్ష్యంగా చేసుకుని పరోక్షంగా ట్వీట్లు చేస్తూ వార్తల్లో నిలుస్తున్నారు.

**కాంగ్రెస్ లోకి రాములమ్మ...!**

టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి నుంచి రాములమ్మకు పిలుపు వచ్చినట్టు తెలుస్తోంది. ఆమె పార్టీలో తగిన ప్రాధాన్యం ఇస్తామని హైకమాండ్ హామీ ఇచ్చినట్టు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల్లో అనుకున్న విధంగా ఫలితాలు వెలువడితే.. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఆమెకు మెదక్ సిట్మెంట్ నుంచి టికెట్ ఇస్తామనే కాంగ్రెస్ అధిష్టానం హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది.

# ఢిల్లీకి కిషన్ రెడ్డి

**మొదటిపేజీ తరువాయి**

అనేది ఆసక్తికరంగా మారింది. ఎన్నికలకు రోజులు దగ్గరపడుతున్న క్రమంలో ఢిల్లీకి వెళ్లడంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. పార్టీలోనూ పలువురు చర్చించుకుంటున్నారు. ఇదిలాఉండగా దీనిపై కేంద్రమంత్రిని అడగగా.. తాను 3 శాఖలకు కేంద్ర మంత్రిని అని, కొద్దిరోజులుగా ప్రచారంలో బిజీగా ఉండటంతో ఫైళ్లన్నీ పెండింగ్ లో ఉన్నాయని, వాటిపై సంతకాల కోసమే వెళ్తున్నట్లుగా చెప్పడం గమనార్హం.

# ఎన్నికల తర్వాత కేసీఆర్ అడ్రస్ గల్లంతు

- కారుకూతలు తప్ప 'కారు' కనిపించదు
- సీఎంగా ఉన్నంతకాలం రాష్ట్రానికి అరిష్టమే
- ముస్లింల జోలికి వస్తే బుల్డోజర్లు దింపుతం
- కాంగ్రెస్ ది ముస్లింలను విభజించే డిక్లరేషన్
- బీజేపీ స్టేట్‌చీఫ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

ఈ అసెంబ్లీ ఎన్నికల తర్వాత సీఎం కేసీఆర్ అడ్రస్ గల్లంతు కావడం ఖాయమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల వరకు కారు కూతలు తప్ప.. కారు కనిపించదని ఆయన వ్యాఖ్యానించారు. సోమాజిగూడ బీజేపీ మీడియా సెంటర్ లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇది తెలంగాణ భవిష్యత్ కు సంబంధించిన ఎన్నిక అని ఆయన చెప్పారు. బీఆర్ఎస్, కాంగ్రెస్.. కు ఓటేస్తే నష్టమే తప్ప ఎలాంటి మార్పు రాదన్నారు. కుటుంబ, అవినీతి పాలనను ఈ పార్టీలు సాగిస్తున్నాయని మండిపడ్డారు. 10 రోజులుగా బీజేపీకి అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. కానీ కొందరు దొంగ కంపెనీల పేరిట సర్వేలు చేస్తున్నారని, ఇంట్లో కూర్చుని సర్వే నివేదికలు రిలీజ్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీజేపీ, జనసేన తరపున మొత్తం 39 మంది బీసీ అభ్యర్థులు బరిలో ఉన్నారన్నారు. బీజేపీ నుంచి 36 మంది, జనసేన నుంచి ముగ్గురు బీసీ అభ్యర్థులకు టికెట్ ఇచ్చామన్నారు. కాంగ్రెస్ 22 మంది ఇచ్చిందని, బీఆర్ఎస్ 23 మందికి మాత్రమే ఇచ్చిందని కిషన్ రెడ్డి మండిపడ్డారు. బీజేపీ 14 మంది మహిళలకు టికెట్లు ఇస్తే.. బీఆర్ఎస్ 8 మందికి మాత్రమే కేటాయించిందని ఆయన ఫైరయ్యారు. గజ్వేల్ లో ఓడిపోతామనే భయంతో కేసీఆర్ రెండు స్థానాల్లో పోటీ చేస్తున్నారని ఆయన చురకలంటించారు. ఈటల బరిలో ఉంటున్నానని చెప్పినప్పటి నుంచి ఆయనకు నిద్ర పట్టడం లేదని ఎద్దేవాచేశారు. కేసీఆర్ ను రక్షించడం కోసమే రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డిని రంగంలోకి దింపారని ఆయన పేర్కొన్నారు. తండ్రీ, కొడుకులు ఇద్దరూ ఓడిపోవడం ఖాయమని, కేసీఆర్ కుటుంబం అంటే ప్రజల్లో కోపం ఏర్పడిందని, అందరూ వారిని వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు. గజ్వేల్, కామారెడ్డిలో కేసీఆర్ పై వ్యతిరేకంగా చాలామంది నామినేషన్ వేశారని, అయితే చాలామందిని బెదిరించి ఉపసంహరణ చేయిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్.. అఖిలేష్ యాదవ్, శరద్ పవార్, నితీష్ కుమార్, కేజ్రీవాల్, కుమారస్వామి ఇతర ప్రాంతీయ పార్టీల నేతలను కలిశారని, వారికి ప్రత్యేక విమానం పంపించి మరీ దావత్ ఇచ్చారని, వారిలో ఒక్కరైనా కేసీఆర్ కు ఇప్పుడు మద్దతు ప్రకటించారా? అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 6 నెలలకో సీఎం అని కేసీఆర్ విమర్శలు చేస్తున్నారని, అదే ఢిల్లీలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడితే 3 నెలలకో ప్రధాని మారతారని ఆయన వెల్లడించారు. సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడితే దేశాభివృద్ధి జరగదని, సంకీర్ణం జరిగితే కేసీఆర్ వెంట వచ్చే ఏకైక పార్టీ ఎంఐఎం మాత్రమేనని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే.. మతపరమైన రిజర్వేషన్లు రద్దు చేస్తామని, ఆ రిజర్వేషన్లను ఎస్సీ, ఎస్టీలకు అమలు చేసి పెంచుతామని కిషన్ రెడ్డి తెలిపారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో రోజ్ గార్ మేళాలాగా ఖాళీలు భర్తీ చేసి నిరుద్యోగులకు నియామకపత్రాలు అందజేస్తామని కిషన్ రెడ్డి స్పష్టంచేశారు. ఈ ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ కూడా ప్రచారంలో పాల్గొంటారని కిషన్ రెడ్డి తెలిపారు.

సీఎం కేసీఆర్ చేతకాని ముఖ్యమంత్రి అని కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. మెడికల్ కాలేజీలు కేసీఆర్ చేతకానితనం వల్లే రాలేదని, కనీసం దరఖాస్తులు కూడా పెట్టుకోలేదని, ఆ సమయంలో ఫామ్ హౌజ్ లో పడుకున్నాడని మండిపడ్డారు. ఇప్పుడు వచ్చి మెడికల్ కాలేజీ ఇవ్వలేదని కేంద్రంపై విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. సకాలంలో భూములు కేటాయించకుండా అభివృద్ధి అంటే ఎలా సాధ్యమని ఆయన ప్రశ్నించారు. తెలంగాణకు ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉన్నంత వరకు అరిష్టమేనని కిషన్ రెడ్డి విమర్శలు చేశారు. ఆయన వల్ల ప్రజలకు రవ్వంత కూడా ఉపయోగం లేదని ధ్వజమెత్తారు. ఇంకో నెలరోజుల్లో అధికారం కోల్పోయే కేసీఆర్ ఇప్పుడు మెడికల్ కాలేజీల గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవాచేశారు. ఎన్నికల తర్వాత టెక్స్ టైల్ పార్క్, సైన్స్ సిటీ, కల్చరల్ సెంటర్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. సైన్స్ సిటీ అంటే తెలియని మూర్ఖులు బీఆర్ఎస్ లో ఉన్నారని చురకలంటించారు. బీఆర్ఎస్ నేతల నెత్తిపై శని ఉందని మండిపడ్డారు. పాతబస్తీలో నిరుపేద ముస్లింల భూములను మజ్లిస్ గుండాలు లాక్కుంటున్నారని కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. వాటిలో షాదీఖాన ఏర్పాటు చేస్తున్నారని, ముస్లింల జోలికి వచ్చే గుండాలపై బుల్డోజర్లు దింపుతామని హెచ్చరించారు. కాంగ్రెస్ ది మైనార్టీ డిక్లరేషన్ కాదని, ముస్లింలను విభజించే డిక్లరేషన్ అని, వారిని బుజ్జగించే డిక్లరేషన్ అని కిషన్ రెడ్డి ఎద్దేవాచేశారు.

# రిగ్గింగ్ జరగకుండా చూడండి

- గోషామహల్‌లో గతంలో జరిగింది
- బుర్ఖాల్లో వచ్చి ఒకరి ఓట్లు మరొకరు వేస్తరు..
- బీఆర్ఎస్ ఏజెంట్లుగా పోలీసుల తీరు
- ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపణ
- సీఈవో వికాస్ రాజ్‌కు కంప్లైంట్



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** గోషామహల్ లో గత ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, ఈ సారి అలాంటి తప్పిదాలు జరగకుండా ఆఫీసర్లు చర్యలు తీసుకోవాలని బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు బుధవారం సీఈవో వికాస్ రాజ్ కు ఆయన కంప్లైంట్ చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ముస్లిం మహిళలు బుర్ఖాలో వచ్చి ఓటు వేస్తారని, వారిని గుర్తించడం అధికారులకు కష్టంగా మారిందన్నారు. బుర్ఖాలో వచ్చి నిజంగా వారి ఓటు వేస్తే పరవాలేదని, కానీ ఒకరికి బదులు మరొకరు ఓటు వేస్తున్నట్లు చెప్పారు. అందుకే ఈసారి అలాంటి తప్పిదాలు జరగకుండా అధికారులు భద్రత పెంచాలని సీఈవోను కోరారు. ఇకపోతే బీఆర్ఎస్ నేతలకు పోలీసులు ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారని ధ్వజమెత్తారు. తన సెగ్మెంట్లో చాలావరకు బోగస్ ఓట్లున్నాయన్నారు. పోలింగ్ ప్రశాంతంగా సాగేందుకు ఈసారి ప్రతీ పోలింగ్ కేంద్రం వద్ద సీసీటీవీ, పోలీస్, సెంట్రల్ ఫోర్సెస్ ఉంచాలని కోరినట్లు చెప్పారు. కొంతమంది పోలీస్ అధికారులు బీజేపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. పోలింగ్ టైంలో బూత్ లోకి ఎవరు వచ్చినా ఐడీ కార్డు చూపించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# కేసీఆర్‌పై ఎన్నికల కమిషనర్ చర్యలు తీసుకోవాలి

**హైకోర్టులో పిటిషన్ వేసిన బల్మూరి వెంకట్**

**హైదరాబాద్,విశాలభారతి:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ తేదీ దగ్గర పడతున్న సమయంలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా అగ్ర పార్టీలు ఎన్నికల ప్రచారం జోరుగా చేస్తుండగా.. ప్రతిపక్ష నేతలు అధికార పార్టీపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సీఎం కేసీ ఆర్ పై కాంగ్రెస్ నేత, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఎన్నికల కమిషనర్ చర్యలు తీసుకోవాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ వేశారు.

కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడి అనంతరం సీఎం కేసీఆర్ ఎన్నికల ప్రచార సభల్లో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం వల్లనే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు దాడులకు తెగబడుతున్నారని బల్మూరి వెంకట్ ఆరోపించారు. న్యాయస్థానాన్ని ఆశ్రయించక ముందే కేసీఆర్ వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినా.. పట్టించుకోలేదని విమర్శించారు. రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారని పిటిషన్‌లో పేర్కొన్నట్లు బల్మూరి వెంకట్ చెప్పారు. తాను వేసిన పిటిషన్ ఈ నెల 16న విచారణకు వచ్చే అవకాశం ఉందని వెల్లడించారు.

# గెలిపిస్తే అభివృద్ధి ఎట్లుంటదో చూపిస్తా

- హుజూర్‌నగర్‌రూపు రేఖలు మార్చేస్తా..
- ఆటో డ్రైవర్లకు నిత్యం అండగా ఉంటా
- ఏఐఎఫ్ బీ అభ్యర్థి పిల్లుట్ల రఘు
- 'సింహం' గుర్తుకు ఓటేస్తామని డ్రైవర్ల శపథం



**సూర్యాపేట, విశాల భారతి:**

సింహం గుర్తుపై ఓటేసి ఏఐఎఫ్‌బీ (ఆల్‌ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్) పార్టీని గెలిపిస్తే అభివృద్ధి అంటే ఎట్లుంటదో చూపిస్తానని ఆ పార్టీ అభ్యర్థి పిల్లుట్ల రఘు అన్నారు. హుజూర్ నగర్‌రూపురేఖలే మార్చేస్తానన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ లో పిల్లుట్ల రఘు చేస్తున్న స్వచ్ఛంద సమాజసేవకు ముగ్ధులై మేళ్లచెరువు మండలానికి చెందిన 50 మంది ఆటో డ్రైవర్లు ఏఐఎఫ్ బీ పార్టీలో చేరారు. పట్టణంలోని పార్టీ ఆఫీస్‌లో రఘు వారి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ పిల్లుట్ల రఘు అన్నను గెలిపించుకుంటామని శపథం చేశారు. అనంతరం రఘు మాట్లాడుతూ.. ప్రజలు, కార్మిక సంఘాల యూనియన్లు మహిళా సంఘాల, ఆటో యూనియన్లు పార్టీలతో సంబంధం లేకపోయినా సొంతంగా తాను చేసిన సేవలకు స్వచ్ఛందంగా మీకు మేము అండగా ఉంటామంటూ, సింహం గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని చెప్పడం చాలా సంతోషంగా ఉందన్నారు. గతంలో కూడా అనేకమంది డ్రైవర్లకు సొంతంగా లైసెన్సులు , యూనిఫాంలు అందించామని అది చూసి ఓర్వలేక కాంగ్రెస్, బీఆర్ఎస్‌పార్టీలు అడ్డుకున్నారన్నారు. అసలు మనం ప్రజాస్వామ్య పాలనలో ఉన్నామా? లేక కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల రౌడీల రాజ్యంలో ఉన్నామా? అని అనిపించిందని వాపోయారు. కాంగ్రెస్ , బీఆర్ఎస్ పార్టీలో ఉన్న స్వార్థపూరిత నాయకులను నియోజకవర్గం నుంచి పంపించడానికే తాను సింహం గుర్తుతో వచ్చానని, ప్రజలందరూ ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో తన లాంటి మంచి వ్యక్తిని ప్రజలు కోల్పోతే, తరాలు మారినా.. యుగం మారినా మళ్లీ రారని ప్రజలు కూడా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని రఘు కోరారు. నియోజకవర్గంలో ఎన్నో సేవలతో గడిచిన కాలంలో విద్య, వైద్య, ఆర్థికంగా ఆదుకుంటూ, నిరుద్యోగులకు కోచింగ్లు ఇప్పిస్తూ, దేవాలయాలను పాఠశాలలను పునర్నిర్మానం చేసి అన్నదానాలు నిర్వహించి, తాగునీటి వసతికి అనేక బోర్లు డ్రిల్లింగ్ లాంటి ఎన్నో స్వచ్ఛంద సేవలు చేశానని గుర్తు చేశారు. తాను సేవలు చేస్తుంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రేక్షక పాత్ర వహించి, కమీషన్లు,కబ్జాలు చేసి ఇప్పుడు ఎలక్షన్ల వచ్చేసరికి మనం దగ్గరకు వచ్చి మా పార్టీకే ఓటేయండి అని అడుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.. ఇలాంటి దొంగ నాయకులు నమ్మవద్దని ప్రజలందరూ నియోజకవర్గంలో మార్పును కోరుకొని సింహం గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని పిల్లుట్ల రఘు అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచాక డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్, యూనిఫామ్స్ సొంత ఖర్చులతో అందిస్తానని రఘు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్బీ పార్టీ ఇన్చార్జిలు, సింహం గుర్తు కార్యకర్తలు, రఘు అన్న అభిమానులు, ఓజో ఫౌండేషన్ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ఓటమి ఖాయం

**మొదటిపేజీ తరువాయి**

కామారెడ్డికి వచ్చారని ప్రతిపక్ష పార్టీలు విమర్శలు కురిపిస్తున్నాయి. కామారెడ్డిలో కూడా కేసీఆర్ ఓడిపోవడం ఖాయమనే జోస్యం చెబుతున్నారు. ఈ క్రమంలో కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో కేసీఆర్ గజ్వేల్, కామారెడ్డిలో రెండు చోట్ల ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు.

గజ్వేల్‌లో బీజేపీ నుంచి ఈటల రాజేందర్ పోటీ చేస్తానని ఎప్పటినుంచో చెబుతున్నారని, అందుకే కేసీఆర్‌లో భయం మొదలైందని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈటల రాజేందర్ అంటే భయపడే కామారెడ్డికి కేసీఆర్ పారిపోయారని ఆరోపించారు. కామారెడ్డిలో కూడా కేసీఆర్ ఓటమి చెందుతారని జోస్యం చెప్పారు. కామారెడ్డిలో కేసీఆర్‌ను గెలిపించాలని కాంగ్రెస్ కుట్ర చేస్తోందని, ప్రతిపక్ష ఓట్లను చీల్చి గెలిపించాలని చూస్తోందని అన్నారు. మంత్రి కేటీఆర్ కూడా సిరిసిల్లలో ఓడిపోతారని కిషన్ రెడ్డి జోస్యం చెప్పారు. గజ్వేల్, కామారెడ్డిలో కేసీఆర్ బెదిరింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని, ఆ రెండు చోట్ల నామినేషన్లు ఉపసంహరించుకోవాలని పోలీసులతో అభ్యర్థులను బెదిరిస్తున్నారని కిషన్ రెడ్డి ఆరోపించారు. ఓటమి భయంతోనే కేసీఆర్ బెదిరింపు రాజకీయాలు చేస్తున్నారని అన్నారు.బుధవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా గజ్వేల్‌లో కేసీఆర్‌కు వ్యతిరేకంగా 114 మంది ధరణి బాధితులు నామినేషన్ వేశారని, కామారెడ్డిలో 58 మంది నామినేషన్లు దాఖలు చేశారని కిషన్ రెడ్డి తెలిపారు. నామినేషన్లు వెనక్కి తీసుకోవాలని పోలీసులతో వారిని కేసీఆర్ బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఇక బీజేపీ పార్టీ ఒక్కటే బీసీల గురించి ఆలోచిస్తుందని కిషన్ రెడ్డి చెప్పారు. బీఆర్ఎస్ 23 మంది బీసీ నేతలకు, కాంగ్రెస్ 22 మంది బీసీలకు మాత్రమే ఎన్నికల్లో సీట్లు ఇచ్చిందని, కానీ తాము 39 మందికి టికెట్లు ఇచ్చామన్నారు. ఈ సందర్భంగా నల్లగొండ బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డిపై జరిగిన దాడిని కిషన్ రెడ్డి ఖండించారు. బీఆర్ఎస్ నేతలు గూండాయిజం చేస్తున్నారని, బీఆర్ఎస్ గూండాలే దాడి చేశారని ఆరోపించారు.

నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పూర్తి చేయాలని కోరుతూ శ్రీధర్ రెడ్డి శాంతియుతంగా ధర్నా చేశారని, దీంతో ఆయనపై పట్టపగలే బీఆర్ఎస్ గూండాలు దాడి చేశారని కిషన్ రెడ్డి విమర్శించారు. ఈ దాడి ఘటనను ఈసీ దృష్టికి తీసుకెళతామని తెలిపారు. ప్రజాస్వామ్యంలో రాజకీయంగా ఎదుర్కొనేందుకు ఇలా దాడులు చేయించడం సమంజసం కాదన్నారు. దీనిపై ఈసీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

DEPARTMENT OF LABOUR
Government of Telangana

# నవంబర్ 30న వేతనంతో కూడిన సెలవు

**కార్మిక శాఖ ఉత్తర్వులు జారీ**

**హైదరాబాద్,విశాలభారతి:** తెలంగాణలో నవంబర్ 30న వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని కార్మిక శాఖ నిర్ణయించింది. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఈనెల 30న జరగనుంది. ఈనేపథ్యంలో కర్మాగారాలు, దుకాణాలు, పరిశ్రమల్లో పనిచేసే సిబ్బందికి వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని కార్మిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అందరూ ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కార్మిక శాఖ ప్రకటనలో పేర్కొంది.



# కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం

**పంగ రాజు**

**మేడిపల్లి,విశాలభారతి:** మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ గెలుపు ఖాయమని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పంగ రాజు ధీమా వ్యక్తం చేశారు.వజ్రేష్ యాదవ్ గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం నిర్వవహించిన పంగ రాజు... వజ్రేషన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# కరకగూడెంలో ఖాళీ అవుతున్న కారు

- బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిక

**కరకగూడెం విశాల భారతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరకగూడెం మండలం, కరకగూడెం గ్రామపంచాయతీ లోని ఎస్సీ కాలనీకి చెందిన 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.



అనంతరం వారు మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే రేగ కాంతారావు నియోజకవర్గ ప్రజలకు అన్ని విధాలుగా అన్యాయం చేశారని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం ఉచిత హామీలు అని చెప్పి గద్దెకెక్కిన కెసిఆర్ అన్ని కులాలను విస్మరించి కులానికి ఒక పథకం పేరు చెప్తూ కులాలను విభజించి పాలించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిని దళితుడిని చేస్తానని కేసీఆర్ మాట తప్పారనీ, దళితులకు మూడెకరాల భూమి ఇవ్వలేదని, దళిత బంధు పేరుతో దళితులందరినీ మరోసారి మోసం చేశారని గుర్తు చేశారు.బిఆర్ఎస్ పార్టీ అవినీతి పాలన నచ్చక కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారంటీలకు, డిక్లరేషన్లకు ఆకర్షితులై,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అభివృద్ధి జరుగుతుందని బుధ వారం నాడు కార్యకర్తలు, మహిళలు,యువకులు పెద్ద ఎత్తున పార్టీలో చేరారన్నారు. అదేవిధంగా తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ ప్రకటించినటువంటి 6 గ్యారంటీలను,రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లలో ప్రవేశపెట్టిన పథకాలను క్లుప్తంగా వివరించారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఎంతోమంది పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారనీ అన్నారు.ప్రతి పేదవాడి గుండెల్లో హస్తం గుర్తు నిలిచిపోయిందని, దానిని తుడిచి పెట్టడం ఎవరికి సాధ్యం కాదని పేర్కొన్నారు.అలాగే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేస్తూ, ఇచ్చిన ప్రతి ఒక్క మాట నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోపినపాక నియోజకవర్గ నాయకులు, బట్టుపల్లి సర్పంచ్ తోలెం నాగేశ్వరరావు, నియోజకవర్గ నాయకురాలు, సమత్ బట్టుపల్లి సర్పంచ్ పోలెబోయిన శ్రీవాణి, కరకగూడెం ఉపసర్పంచ్ రావుల రవి, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి చూసి ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గారు

**నేరేడుచర్ల విశాల భారతి:** అడుగడుగునా జన నిరాజనాలు మంగళహారతులుప్రతి ఊరిలో గడపగడపకు బ్రహ్మ రథం పడుతున్న ప్రజలుఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి అసెంబ్లీ ఎన్నికల ప్రచారంఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గారికి పూలతో ఘన స్వాగతం పలికిన ప్రజలు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నియోజకవర్గ పరిధిలోని నేరేడుచర్ల మండలం సోమవారం గ్రామంలో ముకుందాపురం ఎల్లారం మరియు దాచారం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేస్తూ అభివృద్ధి చూసి ఓటేయమని అన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు

- హుజూర్నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు సాముల శివారెడ్డి ఆధ్వర్యంలో

**నేరేడుచర్ల విశాల భారతి:** నేరేడుచర్ల మున్సిపాలిటీలో బి.ఆర్.ఎస్ .పార్టీ మంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు పార్టీలో బిఆర్ఎస్ పార్టీలోసముచిత స్థానం కల్పించిన దుకు పార్టీలో చేరిన నాటి నుంచి ఎన్నో అవమానాలకు గురి అయ్యానని వెంకటేశ్వర్లు తెలిపారు బి.ఆర్.ఎస్. పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో చింతకుంట్ల సైదులు బెక్కం బ్రహ్మయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారుపట్టణ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలకు ఆహ్వానించారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ప్రకాష్ నాగయ సింగిల్ విండోడైరెక్టర్ సురేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనతం చిన్న సీతారాం రెడ్డి రంగా రెడ్డి పాండు నాయక్ మచ్చ శ్రీను రామ్ రెడ్డి రమాదేవి వెంకట్ రెడ్డి మల్లాచారి సైదా నాయక్ పాల్వాయి కృష్ణమూర్తి గజ్జల కోటేశ్వరరావు యూత్ కాంగ్రెస్ కొప్పుల శ్రీను నాయకులు ఇస్తియాక్ రోషన్ సాయి సుఖేందర్ గౌడ్ నరేష్ ఇంజమూరి శ్రీనివాస్ సైదులు అమరారపు శ్రీరాములు సతీష్ పున్నమ్మ తదితరులు పాల్గొన్నారు.



## మల్లయ్య యాదవ్ గెలుపే లక్ష్యంగా గడపగడపకు ప్రచారం

**మునగాల విశాలభారతి:** కలకోవ గ్రామంలో కోదాడ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శ బొల్లం మల్లయ్య యాదవ్ గెలుపుకై ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మల్లయ్య యాదవ్ గఅహర్నిశలు ప్రజల మధ్యలో ఉంటూ ప్రజలం కష్టాలు తెలుసుకొని నిత్యం ప్రజల కోసం పాటుపడిన నాయకుడు కోదాడ నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలవాలని ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బీసీ యువజన సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కొంపెల్లి వీరబాబు మండల బిఆర్ఎస్ నాయకులు గన్నా నర్సింహారావు గ్రామ బిఆర్ఎస్ నాయకులు మునగలేటి వీరబాబుతొండల లింగయ్య పనస వీరయ్య అమరగాని వీరభద్రం ముదిగొండ సైదులు పనస శ్రీను మామిడి మైసయ్య తొండల ఉపేందర్ అనంతు శ్రీనివాస్ మునగలేటి నాగయ్య మునగలేటి శేఖర్ కుక్కడం సైదులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుంభం అనిల్ కుమార్ రెడ్డికి మద్దతుగా ప్రచారం

**భువనగిరి విశాల భారతి:** భువనగిరి పట్టణంలోని ఆర్.బి నగర్ లో భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సతీమణి కుంభం కిరణ్ జ్యోతి రెడ్డి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తూకాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలపై విస్తృత ప్రచారం చేసి చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలికేట్ తంగళ్ళపల్లి రవి కుమార్ 35 వార్డు కౌన్సిలర్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ పిట్టల సునీత బాలరాజ్, ఎడమ పవన్ ఇందు నరేష్ కూర శీను వినయ్ కుమార్ స్వాతి దాన కొండ వనితప్రజలు ప్రజా ప్రతినిధులు, నాయకులు,



కార్యకర కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు పాల్గొన్నారు.



## ఆత్మ బలిదానాలు విద్యార్థులు చేసుకుంటే రాజకీయ ఉద్యోగాలు కేసీఆర్ కుటుంబానికి వచ్చాయి

- మంత్రి జగదీష్ రెడ్డి మెడికల్ కాలేజీ పేరుతో కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డాడు.
- బి ఎస్ పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్

సూర్యాపేట, విశాలభారతి:తెలంగాణ వస్తే బ్రతుకులు మారుతాయని విద్యార్థులు ఆత్మబలిదానం చేసుకొని తెలంగాణ సాధించుకుంటే కెసిఆర్ కుటుంబానికి రాజకీయ ఉద్యోగాలు వచ్చాయని బిఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ అన్నారు. బుధవారం సూర్యాపేట నియోజకవర్గంలోని చివ్వెంల మండలం ఖాసింపేట, దురాజ్ పల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 46 జీవో ద్వారా ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని, కానిస్టేబుల్ నియామకాలలో 130 మార్కులు వచ్చిన ఉద్యోగం రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.మెడికల్ కాలేజీ, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ల అభివృద్ధి పేరుతో 1000 కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడిన మంత్రి జగదీశ్ రెడ్డి అక్రమ సంపాదన బయటికి తీయాలని డిమాండ్ చేశారు. తొమ్మిది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వకుండా పేద ప్రజలను తీవ్ర ఇబ్బంది గురి చేశారని అన్నారు. అగ్రకుల నాయకులకు ఓట్లు వేస్తే బిల్డింగుల పైనుంచి చూస్తారు కానీ, ప్రజల మధ్యలోకి వచ్చి పలకరించరని అన్నారు.ఎన్ని కేసులు పెట్టినా బహుజనుల అండతో నిలబడతా నే తప్ప పారిపోనని ఘాటుగా స్పందించారు. ప్రచార కార్యక్రమంలో కౌన్సిలర్ ధరావత్ నీలాబాయి లింగా నాయక్, సర్పంచులు బోడబట్ల సునీత శ్రీను, కేశ బోయిన మల్లయ్య, సుంకర బోయిన రాజు, దేశబోయిన సురేష్ తదితరులు పాల్గొన్నారు.కాశింపేట నుంచి మండే గోపి, చిమట శ్రీశైలం, అలిశెట్టి బాలకృష్ణ, పలస కృష్ణ, మద్ది శ్రీను, మద్ది లింగయ్య, ఎస్కే హజార్, నిరుడు సాయి, వసంతపు కలింగం, వసంతపు ఎర్రయ్య, వసంతపు శ్రీకాంత్, వసంతపు లింగరాజు, అలిశెట్టి నరేష్ తదితరులు పాల్గొన్నారు.దురాజ్ పల్లి గ్రామం నుంచి చింతకాయల జానయ్య, చింతకాయల కృష్ణ, మొండికత్తి లింగయ్య, మొండికత్తి శ్రీను, వలపట్ల లింగయ్య, వలపట్ల మధుసూదన్, సారయ్య, వెంకన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వాములకు అన్నదానం

- ప్రారంభించిన మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి

సూర్యాపేట విశాలభారతి: కార్తీక మాసములో నియమ నిబంధనలు పాటిస్తూ నలబై రోజుల పాటు దీక్షలో వుండే అయ్యప్ప స్వాములకు ప్రతిరోజు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం హర్షణీయమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. శ్రీ ధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు, ఇతర దీక్షా స్వాములకు డిసెంబరు 31 వరకు ప్రతిరోజూ శబరినగర్ అయ్యప్ప స్వామి ఆలయం వెనకభాగంలో నిర్వహించే అన్నదానం కార్యక్రమాన్ని మంత్రి జగదీశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దీవెనలు ప్రజలందరిపై వుండాలని, అయ్యప్ప స్వామి అందరిని చల్లగా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జెడ్పి వైస్ చైర్మన్ గోపగాని వెంకట నారాయణ, బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గండూరి ప్రకాష్, మోరిశెట్టి శ్రీనివాస్, డాక్టర్ వూర రామ్మూర్తి, మద్ది శ్రీనివాస్ యాదవ్, శ్రీ ధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి సభ్యులు అంతటి విజయ్, యర్రంశెట్టి ఉపేందర్, రాచకొండ దేవయ్య, రాచకొండ క్రష్ణ, చీపూరి క్రష్ణ, వెంపటి పురుషోత్తం, కొండ్లె రంగయ్య, గుండా శ్రీధర్, పందిరి ఉపేందర్, దేశోజు నాని, గాలి క్రష్ణ, ఎర్ర వెంకన్న, వెంపటి శభరినాథ్ తది తరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**తొర్రూర్ విశాల భారతి:** మండల పరిధిలోని చెందిన గిర్నిబావి తండాకు చెందిన బిఆర్ ఎస్ పార్టీ మూడవ వార్డు మెంబర్ ధారావత్ రవితో పాటు లక్ష్మక్క పెల్లి గ్రామానికి చెందిన 20 మంది గౌడ సంఘానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆ పార్టీని వీడి పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అనుమానుల ఝాన్సీ రెడ్డి గారి సమక్షంలో ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.





## గిరిజనులకు పెద్దపీట వేసింది కాంగ్రెస్

**తొర్రూర్ విశాల భారతి:** రాయపర్తి మండల పరిధిలోని వెంకటేశ్వర పల్లి, జయరామ్ తండా, బాలు నాయక్ తండ, సన్నూరు గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ పల్లె పల్లెకు జాన్సమ్మ కార్యక్రమంలో పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి ఝాన్సీ యశస్విని రెడ్డి కి బతుకమ్మలతో, బోనాలతో ఆ గ్రామ మహిళలు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం రాయపర్తి మండల సన్నూరు గ్రామ ఇన్చార్జిగా ముఖ్యఅతిథిగా కర్ణాటక ఆరోగ్యశాఖ మంత్రి దినేష్ గుండురావు, పార్లమెంట్ ఇంచార్జ్ శోభారాణి హాజరు కావడం జరిగింది. అనంతరం వారు నిర్వహించిన సభలో యశస్విని రెడ్డి మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల మీద ఏర్పడిన తెలంగాణరాష్ట్రం కేవలం కల్వకుంట్ల కుటుంబం చేతిలో వండి అయిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ గా మారుస్తానని చెప్పి అప్పుల అప్పుల కుప్పగా మార్చిన ఘనత కెసిఆర్కే దక్కిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులందరికీ ఆరు గ్యారెంటీ కార్డులు అమలు చేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామన్నారు.నిన్న జరిగిన సభలో కెసిఆర్ మాట్లాడుతూ గిరిజనులకు గిరిజన బంధువు ఇస్తానని మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ తండాలకు చెందిన పొన్నూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## రామపురం పాఠశాలలో స్వపరి పాలన దినోత్సవం

**నడిగూడెం విశాలభారతి:** మండలంలోని రామపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బుధవారం స్వపరి పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి ఎండి సలీం షరీఫ్ హాజరై మాట్లాడుతూ స్వపరి పాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యా బోధన చేయడం ఎంతో ఆకట్టుకుందని ఉపాధ్యాయులుగా ఒక రోజు వ్యవహరించడం పట్ల ఉపాధ్యాయ వృత్తి పట్ల ఆసక్తి కలిగే అవకాశం ఉంటుందని ఉపాధ్యాయుల కష్టసుఖాలను కూడా విద్యార్థులు తెలుసుకునే వీలు కలుగుతుంది అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి రామదాసు విద్యార్థులకు ఆశీస్సులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి శారద, ఎమ్ నాగలక్ష్మి, జి సునీత కుమారి, మద్దెల చిన్నప్ప, కొంపెల్లి శ్రీనివాసరావు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## బొల్లం మల్లయ్య యాదవ్ గెలుపే లక్ష్యంగా ప్రచారం

**కోదాడ విశాల భారతి:** బీఆర్ఎస్ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ గెలుపే లక్ష్యంగా అనంతగిరి మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావు, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మారేపల్లి చార్లెస్ అధ్వర్యంలో గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారాల్లో భాగంగా మొదటగా ఆలయంలో ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ గెలుపును కాక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో గడపగడపకు బిఆర్ఎస్ సంక్షేమ పథకాలను వివరిస్తూ బొల్ల మల్లయ్య యాదవ్ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బొల్లం మల్లయ్య యాదవ్ సొంత నిధులతో అయ్యప్ప గుడికి 18 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టడమే కాకుండా గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయటం జరిగిందని, ప్రజల మధ్య, ప్రజా సేవకుడుగా ఉన్న బోల్లం మల్లయ్య యాదవును గెలిపించుకుంటే మండల కేంద్రాన్ని కోదాడ పట్టణంను తలపించేలా తీర్చిదిద్దుతాడని మరోసారి బొల్లం మల్లయ్య యాదవ్ ను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్న వెంకటేశ్వర్లు, మండల నాయకులు పి వీరయ్య, కోండ్రు బాబు, నాగేశ్వరరావు, కుమార్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## ఓటు ప్రజల చేతిలో వజ్రాయుధం

- యువత ప్రముఖ పాత్ర పోషించాలి
- అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక

**సూర్యాపేట విశాలభారతి:** ప్రజల చేతిలో ఓటు వజ్రాయుధం అని, సరైన పద్ధతిలో ఉపయోగించినప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని అదనపు కలెక్టర్ సీహెచ్. ప్రియాంక అన్నారు. అవినీతి, అక్రమాలు లేని స్వేచ్ఛాయుత ఎన్నికల కోసం యువత కృషి చేయాలి అని విజ్ఞప్తి చేశారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో బుధవారం సూర్యాపేట ఎస్వీ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన ఓటరు చైతన్య సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా క్షేత్ర ప్రచార అధికారి జి. కోటేశ్వర్ రావు అధ్యక్షత వహించిన సదస్సులో ఆమె మాట్లాడుతూ నిజాయితీగా ఓటు వేసేలా చైతన్యం నింపాలని యువతను కోరారు. ప్రతి ఓటు ప్రజాస్వామ్యంలో కీలకమే అని అన్నారు. ఎన్నికల అక్రమాలను అడ్డుకోవడానికి కేంద్ర ఎన్నికల సంఘం తెచ్చిన సీ విజిల్ మొబైల్ యాప్ నీ యువత ఉపయోగించాలని కోరారు. అనంతరం ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఓటరు కోసం అందుబాటులోకి తెచ్చిన వివిధ మొబైల్ యాప్ సేవలను వివరించారు. ఎన్నికల సంఘం ఓటర్ హెల్ప్ లైన్ మొబైల్ యాప్ విద్యార్థులతో డౌన్లోడ్ చేయించారు. అందులో అన్నీ రకాల సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. కార్యక్రమంలో ఎస్వీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశులు, తెలంగాణ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సునీల, అధ్యాపకులు శర్మ, కవిత, అరుణ, ఎన్ ఎస్ ఎస్, ఎన్ సీ సీ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీల విజేతలకు అదనపు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతుల అందచేశారు.



## ఓటు వినియోగంపై అవగాహన

**మహబూబాబాద్ విశాల భారతి:** ఈనెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో 100 శాతం ఓటు హక్కు వినియోగించుకోవాలని డీఆర్డిఏ పీడీ సన్యాసయ్య అన్నారు. డోర్నకల్ మండల కేంద్రంలో రైల్వే జంక్షన్ నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వరకు ఓటరు అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబ్బు, మద్యం కోసం ఓటును అమ్ముకోవద్దని సూచించారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో నేను కచ్చితంగా ఓటు వేస్తాను అనే నినాదంతో ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని ఓటర్లు తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. వివిధ శాఖల ఉద్యోగులు, సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి

- **సిపిఎం కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులు**

**మోతె విశాల భారతి:** నాకు ఒకసారి అవకాశం కల్పిస్తే కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని సిపిఎం కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులు అన్నారు. బుధవారం మోతే మండల కేంద్రంలో నిర్వహించిన సిపిఎం మండల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గం నుండి అనేకమంది శాసన సభ్యులుగా ఎన్నికైనప్పటికీ నియోజకవర్గ అభివృద్ధికి నోచుకోలేదన్నారు. పాలకులు ఎవరైనా అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ప్రజా సమస్యలపైపనిచేసేదికమ్యూనిస్టులేనని అన్నారు.అనేక పార్టీలకు అవకాశం ఇచ్చిన కోదాడ నియోజకవర్గ ప్రజలు ఈసారిజరిగే ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థి అయిన తనను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల్లో అవకాశవాద రాజకీయాలకు పాల్పడుతున్నబిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపిపార్టీలను



ఓడించాలని పిలుపునిచ్చారు.అనంతరం మోతె మండల కేంద్రంలోఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలోసిపిఎం పార్టీ కోదాడ నియోజకవర్గ కన్వీనర్ బుర్రిశ్రీరాములు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మేదరమెట్లవెంకటేశ్వరరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుబెల్లంకొండ వెంకటేశ్వర్లు,దేవరం వెంకటరెడ్డి, మిట్ట గనుపులముత్యాలు, వీరబోయిన రవి, సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, పార్టీ మండల కమిటీ సభ్యులు కాంపాటి శ్రీను, గుంట గానియేసు, కక్కిరేణి సత్యనారాయణ, నాగం మల్లయ్య,చర్లపల్లి మల్లయ్య, కిన్నెర పోతయ్య, కొండ భాస్కర్, సోమ గాని మల్లయ్య,నాయకులుదోసపాటి శ్రీను, ఎడమ పద్మ, బానోత్ శంకర్ నాయక్, వెంకటమ్మ,ఎల్లమ్మ, బోడ పట్ల హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## అన్నదానం మహా పుణ్య దానం

**మునగాల విశాలభారతి:** మండల కేంద్రంలోని హరాహరిసుత అయ్యప్ప స్వామి దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు నల్లపాటి శ్రీనివాస్ కుమారుడు మారుతి జన్మదినం సందర్భంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు నల్లపాటి ప్రమీల, ఆలయ కమిటీ సభ్యులు, మాలదారులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్‌లోకి కొనసాగుతున్న వలసల పర్వం

- **ఎన్నికల ప్రచారంలోనూ వెనుకబడిన కాంగ్రెస్**
- **గులాబీ కండువాలతో ఆహ్వానం పలికిన మంత్రి జగదీశ్ రెడ్డి**

**సూర్యాపేట విశాలభారతి:** సూర్యాపేట నియోజకవర్గంలో 'హస్తం'.. అస్తవ్యస్తం అవగా, మంత్రి జగదీష్ రెడ్డి నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభంజనం కొనసాగుతుంది. కాంగ్రెస్, బిజేపిల నుండి బీఆర్ఎస్‌లోకి వలసల పర్వంకొనసాగుతుంది. మరోవైపు ఎన్నికల ప్రచారంలోనూ వెనుకబడిన కాంగ్రెస్ నుండికీలక నేతల ఒక్కరిగా భీ ఆర్ఎస్ లోకి క్యు కడుతున్నారు. తాజాగా 'గులాబీ' గూటికి ఆత్మకూరు కాంగ్రెస్ నాయకులు నంద్యాల సైదిరెడ్డి తో పాటు,సూర్యాపేట రూరల్ ఆరెగూడెం ఉపసర్పంచ్ నాగరాజు 250 మంది కాంగ్రెస్ కార్యకర్తలు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి సూర్యాపేట టిఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ జగదీశ్ రెడ్డి సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. గులాబీ కండువాతో ఆహ్వానం పలికిన మంత్రి అభివృద్ధికి ఆకర్షితులై, జరగబోయే అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వడానికి భీఆర్ఎస్ లో చేరిన వారందరికీ అభినందనలు తెలిపారు.



## కామ్రేడ్ ముసుకు వెంకయ్యకు నివాళులు

**నడిగూడెం విశాలభారతి:** ఎర్రజెండా ముద్దుబిడ్డ కామ్రేడ్ ముసుకు వెంకయ్య అని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నరు. బుధవారం మండలంలోని బృందావనం గ్రామంలో కామ్రేడ్ ముసుకు వెంకయ్య సంతాప సభలో పాల్గొని మాట్లాడుతూ పేద కుటుంబాల్లో జన్మించిన ముసుకు వెంకయ్య చిన్న వయసు నుండి కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా ఉండి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వారసునిగా మరణించేవరకు ఎర్రజెండా ని వదలకుండా ఆదర్శ కమ్యూనిస్టుగా మరణించిన ఆదర్శ మూర్తికి విప్లవ జోహార్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కోరట్ల శ్రీనివాస్, బొడ్డు వెంకటనారాయణ, కాసాని వినోద్, కొరట్ల ప్రసాదు, బెల్లంకొండ శ్రీను, వారి కుమారులు మూసుకు వీర స్వామి, జానయ్య కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



## కీర్తిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

**భువనగిరి విశాల భారతి:** భువనగిరి పట్టణం 31 వ వార్డు కి చెందిన టాప్స్ నాయకులు రాజేందర్ నాయక్ గారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన సుమారు 50 మంది యువకులు శ్రవణ్, పవన్, కర్ణాకర్, నాని, సాయి, బబ్లు, అఖిల్, ఉపేందర్, తరుణ్, వరుణ్, అభి, శివ, శరత్, గోపి, బన్నీ, అజిత్ కుమార్, దుర్గాప్రసాద్, అరుణ్ కుమార్, నాగరాజు, సత్తయ్య, కిట్టు, శ్రీనివాస్, కిషన్, శంకర్, రాజు, జగదీష్, భాస్కర్, శేఖర్, నవీన్, కె శివ, కె నర్సింగం గార్లతో పాటు మరో 20 మంది యువకులు బిఆర్ఎస్ పార్టీని వీడి అనిల్ కుమార్ రెడ్డి కూతురు కీర్తి రెడ్డి గారి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అవేజ్ చిస్తీ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, నాయకులు మజర్,అభిద్ అలీ, అజాస్ పాల్గొన్నారు.



## బీఆర్ఎస్‌కు తెలంగాణా ప్రజలే అధిష్టానం

- **సీఎం కేసీఆర్ తోనే అభివృద్ధి, సాధ్యం**
- **సూర్యాపేట అభివృద్ధి వెనుక జగదీష్ రెడ్డి కఠోరశ్రమ**

**సూర్యాపేట విశాలభారతి:** కాంగ్రెస్ హయామే.. సూర్యాపేటకు పెను శాపమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, సూర్యాపేట భిఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ జగదీష్ రెడ్డి సతీమణి సునీత జగదీష్ రెడ్డి అన్నారు. సూర్యాపేటలో ఐదు, ఆరో వార్డులలో ఇంటింటికి తిరుగుతూ, ఆప్యాయంగా పలకరిస్తూ, పెద్దల యోగక్షేమాలు తెలుసుకుంటూ నిర్వహించిన ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. భీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించిన సునితమ్మ మాట్లాడుతూ,2014కు ముందు సూర్యాపేట పట్టణం ఎలా ఉండేది, ఇప్పుడెలా ఉందో ప్రజలు గమనించాలన్నారు. రెండుసార్లు బీఆర్ఎస్ ప్రభుత్వం గెలిస్తేనే ఇంత అభివృద్ధి జరిగిందంటే మళ్లీ గెలిస్తే ఇంకెంత అభివృద్ధి జరుగుతుందో ప్రజలు ఆలోచించాలన్నారు. మంత్రి జగదీష్ రెడ్డి నాయకత్వంలో పచ్చదనం, పరిశుభ్రతతో పట్టణం ఆదర్శంగా నిలుస్తున్నదన్నారు. సూర్యాపేట అభివృద్ధి వెనుక జగదీశ్ రెడ్డి గారి కఠోర శ్రమ దాగి ఉందన్న సునీతమ్మ, సూర్యాపేటను మెట్రో నగరంగా తీర్చిదిద్దడమే ఆయన సంకల్పం అన్నారు.సీఎం కేసీఆర్ తోనే అభివృద్ధి,సాధ్యం అన్నారు.కాంగ్రెస్ , బిజేపి లకు ఢిల్లీ పెద్దలు అధిష్టానం అయితే బీఆర్ఎస్‌కు తెలంగాణా ప్రజలే అధిష్టానం అన్నారు. మంత్రి జగదీష్ రెడ్డి గారికి అండగా ఉండి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మరోసారి ఆశీర్వదిస్తే మ్యానిఫెస్టోలో చెప్పినట్లుగామహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా నెలకు రూ.3000 అందించనున్నట్లు తెలిపారు. రూ.400కు గ్యాస్ సిలిండర్‌ను అందిస్తారన్నారు. తెల్లరేషన్ కార్డు కలిగిన 93 లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల కేసీఆర్ బీమా పథకాన్ని అమలుచేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గం లో ఇళ్లు లేని నిరుపేదలకు ప్రతీ ఒక్కరికి ఇల్లు నిర్మించాలనేదే జగదీష్ రెడ్డి గారి ఆకాంక్ష అన్నారు.



## ఆ ఘనత సీఎం కేసీఆర్ దే

**భువనగిరి విశాల భారతి:** అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా భువనగిరి మండలం అనాజ్‌పూర్, రెడ్డి నాయక్ తండా, పచ్చర్ల బోడు తండా, ఆకుతోట బావి తాండ, సురేపల్లి, బొల్లెపల్లి,సిరివేణి కుంట, పెంచికల్ పహాడ్, రామచంద్రా పురం, బండ సోమారం, గౌస్ నగర్, తుక్కాపురం గ్రామాలలో పర్యటించి విస్తృతంగా ప్రచారం నిర్వహించిన భువనగిరి నియోజకవర్గ బిఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఫైళ్ల శేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 కంటే ముందు తెలంగాణ లో గిరిజన తండాల పరిస్థితి చాలా దయనీయంగా ఉందని ఏ తండాలలో చూసినా చెత్త, మురుగు నీటితో దోమలు పేరుకుపోయి అస్తవ్యస్తం గా ఉండి తండా వాసులు రోగాల బారిన పడేవారన్నారు. అన్నారు. రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ తాండలను అన్నింటిని గ్రామ పంచాయతీలు గా మార్చి గిరిజన తాండలను అపురూపంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ గారిది అని మరల బిఆర్ ఎస్ పార్టీని గెలిపించుకుంటే ఇంకా అభివృద్ధి చేస్తామని 60 ఏళ్ళు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ గిరిజనులకు చేసింది శూన్యం అని అన్నారు. ఈనెల 30వ తారికు జరగబోయే ఎన్నికల్లో కారు గుర్తుపై ప్రతీ ఒక్కరూ ఓటు వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జనగాం పాండు జడ్పిటిసి బీరు మల్లయ్య ఎంపీపీ నరాల నిర్మల మాజీ పిఎసిఎస్ చైర్మన్ బలుమూరి మధుసూదన్ రెడ్డి వైస్ మాజీ ఎంపీపీ కేశపట్నం రమేష్ నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జక్కా రాఘవేందర్ రెడ్డి జంగయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు ర్యాకల శ్రీనివాస్, నోముల పద్మం మహేందర్ రెడ్డి ఈర్ల కృష్ణ, బుచ్చిరెడ్డి రెడ్డినాయక్, గోదా శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు .



## ఉత్తమ్ పద్మావతిని అత్యధిక మెజారిటీతో గెలిపించండి

**కోదాడ విశాల భారతి:** చిలుకూరు మండలం జానకి నగర్ తండాలో పద్మావతి రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా చిలుకూరు మండలం కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ అధ్యక్షులు బర్మావత్ రాజేష్ నాయక్ మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి గత వైభవం తీసుకురావాలని ఉత్తమ్ పద్మావతిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జానకి నగర్ తండా ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను ఇంటింటి ప్రచారంలో ప్రతి ఒక్కరికి వివరించి ఉత్తమ్ పద్మావతికే మీ అమూల్యమైన ఓటు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బట్టు అమృ నాయక్ జానకి నగర్ గ్రామ ప్రధాన కార్యదర్శి, బట్టు శ్యాం నాయక్ ఉప సర్పంచ్, నెల్లూరు బ్రహ్మచారి గ్రామ శాఖ అధ్యక్షులు, బర్మావత్ నాగులు గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్, బానోతు రవి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి ఉంటాం

- **టిడిపి మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ జక్కలి ఐలయ్య యాదవ్**

**చౌటుప్పల్ విశాల భారతి:** చౌటుప్పల్ మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చౌటుప్పల్ మండల్ అధ్యక్షులు ఎండి అన్ను భాయ్ ఆధ్వర్యంలో టిడిపి నియోజకవర్గ స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మునుగోడు ఇంచార్జ్ జక్కరి ఐలయ్య పాల్గొన్నారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ టీడీపీ అధిష్టానం ఆలోచన విధానాకి అనుగుణంగా అసెంబ్లీ ఎన్నికలలో వ్యవరిస్తామని అన్నారు. నియోజకవర్గంలో ఎవ్వరికి మద్దతు ఇవ్వాలనే దానిపై ఒకటి రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. తెలంగాణా ప్రజలు టీడీపి ని కోరుకుంటూన్నప్పటికి చంద్రబాబు పై అక్రమ కేసు పెట్టి 53 రోజులు జైల్లో పెట్టడం తో పాటు కొన్ని ప్రత్యేక పరిస్థితిల రీత్యా టీడీపీ దూరం గా ఉన్న విషయాన్ని గమనించాలని అన్నారు. చంద్రబాబు జైలుకు వెళితే రాష్టంలో లక్ష్మల మంది రోడ్ల మీదికి వచ్చి టీడీపీ కి బాబుకు మద్దతు తెలిపారని అన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్ష అనుగుణంగా టీడీపీ పనిచేస్తుందని చెప్పారు. పేదల కు వేదకైనా టీడీపి ని కష్ట కాలం లో కాపాడుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బడుగు లక్ష్మయ్య.సిలువేరు నరసింహ.నెట్టు శ్రీకాంత్.నల్ల పర్వతాలు.బి మల్లారెడ్డి. మారగోని అశోక్.తడ్కా కోటేశ్వర్.ఎండీ వహిద్. సుంకరి జంగయ్య. తొర్పునూరి శ్రీను.సోమ్లా నాయక్. తదితరులు ఉన్నారు



## నకిరేకల్ లో గెలిచేది కాంగ్రెస్ పార్టీ నే - వేముల విపుల్

**నకిరేకల్ విశాలభారతి:** నకిరేకల్ లో గెలిచేది కాంగ్రెస్ పార్టీ నే అని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం తనయుడు వేముల విపుల్ అన్నారు. చిట్యాల మండలం నేరడ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాటమయ్య దేవస్థానంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి దుబ్బాక అమరేందర్ రెడ్డి (ఎన్నారై) ఆధ్వర్యంలో గడప గడపకి వెళ్తూ కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకి ఓటు వేయాలని అభ్యర్థిస్తు మానిఫెస్టో ప్రతులను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ప్రతి ఒక్కరికి వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల విదేశంలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.దుబ్బాక అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుంది రాగానే సోనియా గాంధీ ఇచ్చిన ఆరు హామీలను అమలు చేసి ప్రతి పేదవాడి అభ్యున్నతికి పాటుపడతామని తెలిపారు. వేముల వీరేశం ను అత్యధిక మెజార్టీతో గెలిపించి నకిరేకల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వడ్డగాని నరసింహ గౌడ్, దుబ్బాక జగ్జీవన్ రెడ్డి,దుబ్బాక రజనీకాంత్ రెడ్డి,చిరబోయిన కృష్ణయ్య, మిర్యాల నరేష్, సముద్రాల శంకర్,వర్కాల గాలిబ్, మిర్యాల మహేందర్, వెంకట్రావు,చంద్రయ్య,వార్డు సభ్యులు దోటీ లింగయ్య, రామచంద్రు వడ్డేపల్లి పుష్ప, బిక్షం,వల్లం యాదిరెడ్డి, లింగారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఫారెస్ట్ ఆఫీసర్ల దాష్టికం

**మణుగూరు విశాల భారతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం మున్సిపాలిటీ పరిధిలోని కమలాపురం గ్రామంలో బుధవారం నాడు ఫారెస్ట్ అధికారులకు గ్రామస్తులకు ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. కమలాపురం గ్రామం లో గత 50 ఏళ్లుగా వరదలు వచ్చినప్పుడు ఇల్లు నీట మునిగిపోతున్నాయని గ్రామస్తులు ఇదే గ్రామంలో ఎత్తు ప్రాంతంలో గూడు కట్టుకొని ఆవాసం ఉంటుంటే ఫారెస్ట్ అధికారులు వచ్చి ఇళ్లను కూలగోడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఇల్లు నీట మునుగుతున్నా ఎంతోమంది అధికారులకు మా బాధను విన్నవించుకున్నా మా బాధలు ఎవరు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు. విషయం తెలుసుకున్న పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ కో ఆర్డినేటర్ గురజాల గోపి, సిపిఐ నాయకులు అయోధ్య సంఘటన స్థలానికి చేరుకొని అధికారులకు, గ్రామస్తులకు నచ్చజెప్పి ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని అందుకు తగినంత సమయం ఇవ్వాలని అధికారులను ఆయన కోరారు.

## పార్టీ కార్యాలయం ప్రారంభించిన చేసిన కీర్తి రెడ్డి

**భువనగిరి విశాల భారతి:** పట్టణంలో 24 వ వార్డు 58వ బూత్ నందు చల్లగురుగుల రఘుబాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయమును అనిల్ కుమార్ రెడ్డి , కుమార్తె కీర్తి రెడ్డి ప్రారంభించడం జరిగింది. కార్యాలయ ప్రారంభానికి విచ్చేసిన వార్డు ప్రజలతో కీర్తి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఒకసారి అవకాశం ఇవ్వమని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు సత్యనారాయణ, ఎండ శ్రీకాంత్ బూత్ కమిటీ



సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

- **జగన్ యాదవ్ ఆధ్వర్యంలో చేరిన రేవెల్లి బీఆర్ఎస్ నాయకులు**
- **'హస్తం' కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాజగోపాల్‌రెడ్డి**

**మునుగోడు, విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నేత, మునుగోడు కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. నాంపల్లి మండలం రేవెల్లి గ్రామానికి చెందిన 50 మంది బీఆర్ఎస్‌నాయకులు బుధవారం మునుగోడు నియోజకవర్గ యువ నాయకుడు బట్టు జగన్‌యాదవ్, ఏవీరెడ్డి, పూల వెంకటయ్య, రఘుపతి రెడ్డి ఆధ్వర్యంలో .. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. వారికి రాజగోపాల్‌రెడ్డి 'హస్తం' కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ యువ నాయకుడు జగన్ యాదవ్‌మాట్లాడుతూ.. తెలంగాణ యువకులు ఆత్మహత్యలు చలించిన కాంగ్రెస్‌పార్టీ అధినేత్రి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రమిస్తే.. మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణను అప్పుల కుంపటిగా మార్చిన దుర్మార్గుడు కేసీఆర్ అని విమర్శించారు. నియంత పాలన, మోసపూరిత విధానాలతో తెలంగాణ యువత భవిష్యత్‌ను అంధకారం చేసిన కల్వకుంట్ల కుటుంబానికి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మునుగోడు కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని, ఈ ఎన్నికల్లో గెలుస్తామని జగన్‌యాదవ్‌ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొండేటి వెంకటయ్య, బట్టు శీను, వంగూరి చంద్రయ్య, రవి, శ్రీశైలం, రామస్వామి, రవి, సత్యనారాయణ, కొండల్, వంగూరి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. ఆరు గ్యారంటీ పథకాలు ఇంటింటికీ ప్రవేశ పెట్టాలి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాల గురించి ప్రతి ఒక్కరూ ఇంటింటికీ ప్రచారం చేయాలని మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ నాయకుడు బట్టు జగన్ యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి తో కలిసి నాంపల్లి మండలం వడ్డేపల్లి లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైతన్యానికి మారుపేరైన మునుగోడులో కాంగ్రెస్‌పార్టీని, భారీ మెజారిటీతో గెలిపించి సత్తా చాటుదామని పిలుపునిచ్చారు. మునుగోడు ప్రజలు కేసీఆర్‌మోసపూరిత మాటలు నమ్మవద్దని, రాజగోపాల్‌రెడ్డితోనే మునుగోడు అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రతి నియోజకవర్గంలో
# 5 మోడల్, 5మహిళా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

- **జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక**

మహబూబాబాద్ విశాల భారతి: ప్రతి నియోజకవర్గంలో 5 మోడల్ పోలింగ్ కేంద్రాలు, 5 మహిళా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినందున అందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. బుధవారం ఐ.డి.ఓ.సి.లోని కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో ఎంపీడీఓ లు, ఇంజనీరింగ్ అధికారులు తో పోలింగ్ కేంద్రాల వసతుల కల్పన పై ఎన్నికల అధికారి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ... సాధారణ పోలింగ్ కేంద్రాల వసతుల కల్పన కంటే మిన్నగా మోడల్,మహిళ పోలింగ్ కేంద్రాలను తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో మిషన్ భగీరథ రన్నింగ్ నీరు ఉండి తీరాలని, ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. క్రింద మరుగుదొడ్లు నిర్మాణం, మనఊరు మనబడి క్రింద కాంపౌండ్ వాల్ నిర్మాణాలు, గ్రామ పంచాయతీ నిధులతో ర్యాంప్స్, లైట్స్, త్రిప్లగ్ పిన్ సౌకర్యాలు కల్పించాలన్నారు. బి.ఎల్.ఓ.లచే పోలింగ్ కేంద్రంలో సిసి కెమెరాలు, త్రిప్లగ్ పిన్, వంటివి పోలింగ్ కేంద్రం లే అవుట్ మ్యాప్ ను రూపొందించి ఇవ్వాలన్నారు. ఈ నెల 23వ తేదీ నుండి 25వ తేదీ లోపు జిల్లా కేంద్రం నుండి పంపిస్తామని 28వ తేదీ లోగా పోలింగ్ కేంద్రాల లొకేషన్ కు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జడ్పి సి.ఈ.ఓ. రమాదేవి, ఇంజనీరింగ్ అధికారులు తానేశ్వర్, సురేష్, హేమలత,అరుణ్ కుమార్, ఎంపిడివోలు పాల్గొన్నారు.



# రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- **కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి**

**కోదాడ విశాల భారతి:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక సీట్లు సాధించి అధికారంలోకి రాబోతుందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. అనంతగిరి మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. త్రిపురారంలోని పెద్దమ్మ తల్లి గుడిలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జరిగిన ప్రచార కార్యక్రమంలో ఉత్తమ్ పద్మావతి మాట్లాడుతూ రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక సీట్లు సాధించి అధికారంలోకి రాబోతుందని అన్నారు. కోదాడ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో మెజార్టీ ప్రజలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి అని కోరుకుంటున్నారని అన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు చేసింది ఏమీ లేదని పార్టీ నాయకుల స్వలాభం కోసం మాత్రమే సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారెంటీ పథకాలు వర్తింప చేస్తామని తెలియజేశారు. ప్రచార క్రమంలో గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని గెలుపు కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పద్మావతికి ఘన స్వాగతం పలికారు. ఈ ప్రచార కార్యక్రమంలో అనంతగిరి జడ్పిటిసి కొనతం ఉమా, త్రిపురారం సర్పంచ్ మందడి వీరమ్మ, ఈదుల కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస రెడ్డి, మండల నాయకులు పాల్గొన్నారు.



# ఏజెన్సీ దళితులందరికీ దళిత బంధు హామీ

- **ముఖ్యమంత్రి కేసీఆర్ కు హర్షం ప్రకటించిన దళిత సంక్షేమ సంఘం**

**భద్రాచలం విశాల భారతి:** ఏజెన్సీ ప్రాంతాల్లో దళితులు ఎటువంటి రాజ్యాంగ పరమైన హక్కులు లేకుండా, ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు లేకుండా దుర్భరమైన జీవితం గడుపుతున్న ఏజెన్సీ దళితులందరికీ దళిత బంధు హామీ ఇచ్చిన కేసీఆర్ కి దళిత సంక్షేమ సంఘం తరుపున హర్షం ప్రకటిస్తున్నామని దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాచలం పట్టణంలో అశోక్ నగర్ కొత్త కాలనీలో జరిగిన సమావేశంలో ముద్దా పిచ్చయ్య మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం బ్రిటిష్ పాలనలో ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న దళితులను కొండ గిరిజనుగా గుర్తించారని, స్వాతంత్ర్య అనంతరం ఏజెన్సీ ప్రాంత దళితులు స్వాతంత్రం కోల్పోవాల్సి వచ్చిందని అన్నారు. ఈ ఏజెన్సీ ప్రాంతంలో దళితులు రాజ్యాంగం కల్పించిన హక్కులు రిజర్వేషన్లు అమలు కాక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, చదువుకున్న దళిత నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక ఉపాధి లేక వ్యవసాయ కూలీలుగా మారుతున్నారని,సేద్యం చేసే భూమిపై ,నివసించే ఇంటిపై హక్కులేకుండా జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఏజెన్సీ దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై గత 12 సం"రాలుగా దళితసంక్షేమసంఘం ఆద్వర్యంలో అధికారులకు,ప్రజాప్రతినిధులకు వినతి పత్రలు ఇచ్చి,ఉద్యమాలు చేసినా పట్టించున్న నాధుడే లేడని అన్నారు. ఈ ప్రాంతం నుండి ఏంతో మంది ప్రజాప్రతినిధుగా గెలిసి ఏ రోజు కూడా ఏజెన్సీ దళితల సమస్యలు పట్టించుకోలేదు. కేవలం ఓట్లు కోసమే ఉపయోగించుకున్నారని అన్నారు. ఇటువంటి తరుణంలో నిన్న భూర్గంపహాడ్ మండలంలో జరిగిన బహిరంగ సభలో పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు, భద్రాచలం బిఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలోనే ఈ ఏజెన్సీ ప్రాంతాల్లో దళితులు ఎటువంటి హక్కులు లేకుండా జీవిస్తున్నారని, వారికి దళిత బంధు పథకం పూర్తిగా దళితులందరికీ అమలు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ని కోరామన్నారు.




# ఘనంగా లూనావత్ కృష్ణ పుట్టినరోజు వేడుక

**మహబూబాబాద్ విశాల భారతి:** కురవి మండలంలోని బంచరాయితండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు కృష్ణ పుట్టినరోజు వేడుకలు బంచరాయితండ లో అంబరాన్నంటాయి. ఈ పుట్టినరోజు వేడుకకు ముఖ్యఅతిథిగా బంచరాయితండ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు లూనావత్ విజయ నాయక్ హాజరై కేకును కట్ చేశారు. లూనావత్ కృష్ణ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా బంచరాయితండ గ్రామ పార్టీ అధ్యక్షులు లూనావత్ విజయ్ నాయక్, మాజీ సర్పంచ్ పున్నం లు మాట్లాడుతూ... డోర్నకల్ గడ్డ మీద మండే సూర్యుడు జాటోత్ రామచంద్రు నాయక్ గెలుపుకై బంచరాయితండ గ్రామవాసులు అందరూ ఒక తాటిపై వచ్చి గెలిపించవలసిన బాధ్యత మన అందరిపై ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రవి మండల యూత్ ఉపాధ్యక్షుడు శ్యాం కుమార్, చందు, సేట్యి, వీరు, శ్రీను, భాస్కర్, బద్రు, అప్పారావు, శంకర్, వెంకన్న, చింటూ, బిక్కు, లచ్చిరాం, బొజ్జ, శ్రీకాంత్, సూర్య, రాజు, హాప్ల, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోమగాని వేణు గౌడ్ జన్మదిన వేడుకలు

- **కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన మంత్రి జగదీష్ రెడ్డి**

**సూర్యాపేట విశాలభారతి:** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 13వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ యువజన నాయకులు సోమగాని వేణు గౌడ్ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యాపేట శాసనసభ్యులు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి వేణు తో కేక్ కట్ చేయించి తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ ఎలాంటి కార్యక్రమాన్ని అప్పగించిన నిబద్ధతతో పనిచేసి ఆ కార్యక్రమాన్ని పూర్తి చేసే వేణు లాంటి కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీకి ఎంతో అవసరమని అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేస్తున్న వేణును ఆయన అభినందించారు. అనంతరం పట్టణానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు పార్టీ ప్రముఖులు వేణుకు శుభాకాంక్షలు తెలిపి కేక్ తినిపించారు. ఈ కార్యక్రమంలో



జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జిల్లా బిఆర్ఎస్ నాయకులు కోణతం సత్యనారాయణ రెడ్డి,కెక్కిరేణి నాగయ్య గౌడ్,తౌడోజు సలేంద్రచారి, దేవరకొండ జనార్ధన్ , రాచకొండ నరేష్ 13వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.కె రఫీ,ఉప అధ్యక్షులు జాను నాయక్, బాలెంల ఉప్పలయ్య, బంటు ఉప్పలయ్య , నరేష్‌గౌడ్ యువకులు,తదితరులు పాల్గొన్నారు.




# పిఆర్టియు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాదం బిక్షపతి

**నల్లగొండ విశాలభారతి:** యాక్టివా తెలంగాణ నల్లగొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాదం బిక్షపతి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నల్లగొండ పట్టణంలోని ఎస్.బి ఆర్ గార్డెన్స్ లో జరిగిన పిఆర్టియు తెలంగాణ నల్లగొండ జిల్లా సర్వసభ్య సమావేశంలో ప్రస్తుత చిట్యాల మండల గౌరవ అధ్యక్షులుగా ఉన్న బాదం బిక్షపతి ని రాష్ట్ర అధ్యక్షులు చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి అంజిరెడ్డి మరియు మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకరి బిక్షం గౌడ్ ల సమక్షంలో నల్లగొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బిక్షపతి ని చిట్యాల మండలం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రేబల్లి శరత్, బండ విజయ్ కుమార్ కార్యవర్గ సభ్యులు కృష్ణమూర్తి, దంతూరి సైదులు గౌడ్, యాదయ్య, వనజ, అంజయ్య, లింగస్వామి, మరియు కరుణాకర్ గౌడ్ తదితరులు అభినందనలు తెలియచేయజేశారు.



# బీఆర్ఎస్, బిజెపి పార్టీలను ఓడించండి

**సూర్యాపేట విశాలభారతి:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను ఓడించాలని నిరుద్యోగులకు విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పిడిఎస్యు, పివైఎల్ రూపొందించిన విద్యార్థి నిరుద్యోగుల మేనిఫెస్టోను బుధవారం జిల్లా కేంద్రం లోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా పివైఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నల్గొండ నాగయ్య, ధరావత్ రవి, పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల కాలంలో కనీసం 50 ఏళ్ల ఉద్యోగాలు కూడా భర్తీ చేయకుండా నిరుద్యోగులను విద్యార్థులను మోసం చేసిన టిఆర్ఎస్ బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. అధికారంలోకి రాగానే ఉద్యోగాలు భర్తీ చేస్తానని మోసపూరిత వాగ్దానాలు చేసి నేడు నిరుద్యోగులను మోసం చేసి పబ్బం గడుపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. టీఎస్పీఎస్సీ నిర్లక్ష్యం, రాష్ట్ర ప్రభుత్వం చేతకానితనం మూలంగా లక్షలాది మంది నిరుద్యోగులు అన్యాయానికి గురయ్యారని, ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు విద్యార్థులకు కేజీ టు పీజీ ఉచిత విద్యా అని చెప్పి ఎక్కడ కూడా వాటి ఊసే లేకుండా పోయిందని అన్నారు. లక్షలాదిమంది విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించకుండా పేద విద్యార్థులను ఉన్నత విద్య నుండి దూరం చేసే ప్రయత్నాలు చేస్తుందని మండిపడ్డారు. ఉద్యోగాలు కల్పించవని ఎన్నిసార్లు ఆందోళన చేసిన ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని వారు అన్నారు గతంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా నేడు మళ్లీ రావడం కోసం టిఆర్ఎస్ బిజెపి ప్రభుత్వం అనేక రకాల కుట్రలు పన్నుతున్నాయని ఇలాంటి మోసపోతే కుట్రలకు నిరుద్యోగులు విద్యార్థులు మోసపోవద్దని సూచించారు. మన ఓట్ల కోసం వచ్చే బిఆర్ఎస్ బిజెపి ఎమ్మెల్యేలను ఓడించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పివై ఎల్ జిల్లా సహాయ కార్యదర్శి వీరబోయిన రమేష్, పిడిఎస్యు జిల్లా నాయకులు సింహాద్రి, కరీమ్, వెంకటేష్, గణేష్, సైదులు, సురేష్ అభిషేక్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 32 నామినేషన్లు ఉపసంహారణ

- **జిల్లాలో పోటీలో ఉన్న 92 అభ్యర్థులు**
- **కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్**

సూర్యాపేట విశాలభారతి: జిల్లాలో 154 మంది అభ్యర్థులు నామినేషన్లు సమర్పించగా ముందుగా తిరస్కరణ లో 30 నామినేషన్లు తిరస్కరణ కాగా 124 నామినేషన్లు అర్హత కలిగి ఉండగా అందులో బుధవారం జరిగిన ఉపసంహారణలో మరో 32 మంది అభ్యర్థులు తమ నామినేషన్లు ఉప సంహరించుకున్నట్లు కలెక్టర్ తెలిపారు జిల్లాలోని నాలుగు నియోజక వర్గాలలో 92 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని కలెక్టర్ తెలిపారు. హుజూర్ నగర్ నియోజక వర్గంలో 11 అభ్యర్థులు , కోదాడ 2, సూర్యాపేట 12, తుంగతుర్తి లో 7 మంది అభ్యర్థులు ఉపసంహరించుకున్నారని,




మొత్తం 92 అభ్యర్థులు పోటీలో ఉన్నారని తెలిపారు. త్వరలో స్వతంత్ర అభ్యర్థులకు ఎన్నికల నిబంధనల మేరకు గుర్తులను కేటాయిస్తామని తెలిపారు. అభ్యర్థులు ప్రచారం సమయంలో ఎన్నికల నిబంధనలు తప్పక పాటిస్తూ సహకరించాలని, జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండాక్ట్ అమలులో ఉన్నదని ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.



## పొన్నం ప్రభాకర్ సమక్షంలో
# కాంగ్రెస్ పార్టీలో చేరిన ఘనపూర్ సర్పంచ్

**సైదాపూర్, విశాల భారతి:** హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ సమక్షంలో ఘన్ పూర్ సర్పంచ్ తడిసిన వెంకట్ రెడ్డి 5 గురు వార్డు మెంబర్లతో సహా కలిసి బీఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పొన్నం వారికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఇందులో వార్డు మెంబర్లు పంజాల సదానందం, పెద్దన్న చారి, బెల్లం గణేష్, పొన్నం శ్రీ కళ , లక్ష్మి నారాయణ, కో ఆప్షన్ సభ్యులు మజ్జిక బీరయ్య, శివ నాథుని వెంకటేశ్వర్లు, రాఘవ రెడ్డి, లింగ రెడ్డి, తిరుపతి రెడ్డి, సుధాకర్ రెడ్డి తదితులున్నారు.

# కిషోర్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**నూతనకల్,విశాలభారతి:** నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత గాదరి కిషోర్ కుమార్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిఆర్ఎస్ యూత్ మండల ప్రధాన కార్యదర్శి కనకటి మహేష్ గౌడ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎర్రపాడు గ్రామంలో నిర్వహించిన ఇంటింటి ఎన్నికల ప్రచారంలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ఓటర్లకు అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ పథకాలు కొనసాగాలన్న నూతన పథకాలు అమలు కావాలన్నా రాష్ట్రంలో బిఆర్ఎస ్గెలుపొందాలని నియోజకవర్గంలో కిషోర్ ని గెలిపించి ముఖ్యమంత్రిగా కెసిఆర్ ను మూడవసారి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని అన్నారు ఈ కార్యక్రమంలో




గాడిదల రజిత లింగరాజు బిఆర్ఎస్ నాయకులు మహేష్ ఇరుగు సందీప్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నీరజ చిత్ర పటానికి నివాళులు

- **మంత్రి సత్యవతి రాథోడ్**

**మహబుబాబాద్ విశాల భారతి:** జిల్లా సీరోలు మండలం, కాంపల్లి గ్రామానికి చెందిన ఏఈ వడ్డేపల్లి పుల్లయ్య కూతురు ఇటీవల అమెరికాలో రోడ్డు ప్రమాదంలో మరణించగా కాంపల్లిలో వారి స్వగృహానికి చేరుకుని కి,శే, వడ్డే నీరజ చిత్రపటానికి రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి వర్యులు శ్రీమతి సత్యవతి రాథోడ్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పుల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన ఓదార్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్



రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గుగులోత్ నెహ్రూ, ఐలీ నరహరి, పెద్ది వెంకన్న, చంద్రయ్య, బత్తిని వెంకన్న, శ్రీను, పెద్ది అనిల్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ కి బిగ్ షాక్

**భద్రాచలం,విశాల భారతి;** బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో భద్రాచల శాసనసభ్యులు,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మినీ హోటల్ అసోసియేషన్ అధ్యక్షులు బిఆర్ఎస్ నాయకులు మహమ్మద్ జిందా భద్రాచలం వస్త్ర వ్యాపారస్తులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు దొడ్డిపట్ల కోటేష్ మూడు వందల మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేశారు.కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# బీఎస్పీ తోనే తండాలు అభివృద్ధి

- సువేన్ కంపెనీలో స్థానికులకే ఉద్యోగ అవకాశం
- మాజీ ఉప సర్పంచ్ బిక్షం నాయక్ చేరికతో పార్టీకి మరింత బలం
- బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్

**సూర్యాపేట,విశాలభారతి:** బీఎస్పీ పార్టీ గెలిస్తేనే తండాలు అభివృద్ధి చెందుతాయని, సువేన్ కంపెనీలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ అన్నారు. బుధవారంసూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని మున్సిపల్ 6వ వార్డు పరిధిలో గల వస్రాం తండాలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతకాలం స్థానికేతర ల కు ఓటు వేసి గెలిపించుకున్నాం, కానీ ప్రస్తుతం స్థానికుడినైనా నాకు ఒక్కసారి అవకాశం కల్పించాలని కోరారు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేశారు తప్ప అభివృద్ధి కోసం ఎలాంటి నిధులు మంజూరు చేయలేదని పేర్కొన్నారు.తెలంగాణ వస్తే అభివృద్ధి చెందుతుంది అనుకున్నాము కానీ తండాలు అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు.గతంలో ఓట్లు వేసిన నాయకులు అక్రమ సంపాదనకు పాల్పడ్డారు తప్ప ప్రజల అభివృద్ధి కోసం పనిచేయలేదని అన్నారు. బహుజనులు అభివృద్ధి చెందాలంటే బీఎస్పీ పార్టీ ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ధరావత్ నీలాబాయి లింగా నాయక్, సేవ్య నాయక్, దేశబోయిన సురేష్, నాగరాజు, హరి ప్రసాద్, కృష్ణ నాయక్, నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వస్త్రం తండా మాజీ ఉప సర్పంచ్ ధరావత్ బిక్షం నాయక్, జిల్లా మహిళా సంఘం నాయకురాలు ముత్యాలి తో పాటు 50 మంది కార్యకర్తలు బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు రాజీనామా చేసి వట్టే జానయ్య యాదవ్ సమక్షంలో బిఎస్పి పార్టీ ప్రాథమిక సభ్యత్వం తీసుకొని బిఎస్పీలో చేరారు.పార్టీలో చేరిన వారిలో కాంతమ్మ, కౌసల్య, శైలి, భారతమ్మ, వెంకటయ్య, రాములు, సేవ్య, జామ్లు, కౌసల్య, అచ్చాలి ఉన్నారు.



## గడపగడపకు బిఆర్ఎస్ ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే

**మంచిర్యాల, విశాల భారతి:** అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంచిర్యాల నియోజకవర్గం, మంచిర్యాల పట్టణంలోని పాత మంచిర్యాలలో ప్రతి ఇంటికి వెళ్లి సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమాభివృద్ధిని అలాగే బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి నవంబర్ 30వ తేదిన జరిగే ఎన్నికల్లో కారు గుర్తును ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ప్రజలను కోరారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోవద్దని కెసిఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు, అందుతున్నాయి అని వారు అన్నారు.



## సొంత గూటికి చేరిన 2వ వార్డు కౌన్సిలర్ తూనం రోజా

**తొర్రూరు,విశాలభారతి:** ఇటీవల మంత్రి కేటీఆర్, దయాకర్ రావుల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన తొర్రూరు మున్సిపల్ 2వ వార్డు కౌన్సిలర్ తూనం రోజా ప్రభుదాస్, యువ నాయకులు తూనం శ్రావణ్ కుమార్ లు సొంతగూటికి చేరారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి యశస్విని రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి యశస్విని రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యశస్విని రెడ్డి మాట్లాడుతూ గులాబీ పార్టీకి వెళ్లిన వారంతా మరో మారు ఆలోచించుకొని కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ తోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని నమ్మి ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, పాలకుర్తిలో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయమన్నారు.అనంతరం కౌన్సిలర్ తూనం రోజా మాట్లాడుతూ తమకు టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాయమాటలు చెప్పి పార్టీలో చేర్చుకున్నారని,తిరిగి తన సొంత పార్టీ అయిన కాంగ్రెస్ లో చేరడం సొంత ఇంటికి వచ్చినట్లుగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి,టిపిసిసి మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, అనుమాండ్ల నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, నాయకులు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, కాందాడి అశోక్ రెడ్డి, నరేందర్ రెడ్డి, బిక్షం గౌడ్, నల్లపు వెంకన్న, అరుణ్ తదితరులు ఉన్నారు.



# సిపిఐఎం అభ్యర్థిని గెలిపించండి

**మాజీ ఎమ్మెల్సీ సీతారాములు**

**నకిరేకల్, విశాలభారతి:** పార్టీలు మారే అభ్యర్థులకు ఓటు వేసే కంటే నిజాయితీగా పనిచేసే సిపిఐఎం పార్టీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా చట్టసభల్లో ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి దోహద పడుతుందని సిపిఐఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. చిట్యాల మండలం వెంకటాపురంలో ప్రారంభమైన సిపిఐఎం ఎన్నికల ప్రచారం బుధవారం నేరడ గ్రామంలో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. దేశంలో ప్రమాదకరమైన రాజకీయాలు బిజెపి నడుపుతుందని మునుగోడు నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి ని ఓడించడం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ కు కమ్యూనిస్టులు అవసరం ఏర్పడిందని అన్నారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు మాకు స్వచ్ఛందంగా మద్దతు తెలపాలని కోరగా పేదల పక్షాన పోరాడే సిపిఎం పార్టీ చట్టసభల్లో ప్రజల తరపున తమ వానిని వినిపించాలని ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని అన్నారు. కష్టజీవుల హక్కులు కాపాడడం కోసం ప్రపంచమంతా కమ్యూనిస్టు పార్టీలు ఉన్నాయని అన్నారు పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని చేనేత కార్మికుల పెన్షన్లు ఉపాధి హామీ చట్టం కమ్యూనిస్టుల పోరాట ఫలితమే అని అన్నారు. సిపిఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు మాట్లాడుతూ దళితులను సీఎం చేస్తానని, ప్రతి ఒక్క దళితునికి మూడెకరాల భూమి ఇస్తానని బిఆర్ఎస్ పార్టీ మోసం చేసిందని అన్నారు, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు తమ స్వప్రయోజనాల కోసం పార్టీలు మారి పోటీ చేస్తున్నారని అన్నారు. ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తే నిరంతరం పేదల పక్షాన చట్టసభల్లో తన వానిని వినిపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, జిట్టా సరోజ, మల్లం మహేష్, చిట్యాల మండల రూరల్ కార్యదర్శి ఆరూరి శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య, మాజీ మండల పరిషత్ అధ్యక్షులు జోగ్రీగల శ్రీనివాసులు, పార్టీ నాయకులు ఎస్ ఆర్ వెంకటేశ్వర్లు, బయ్యన్న, గాలి నరసింహ, శీల రాజయ్య,మెట్టు నరసింహ, ఉయ్యాల సత్తయ్య , అక్కెనపల్లి నాగయ్య, నకిరేకంటి రాములు ,పంది రమేష్, కల్లూరి కుమారస్వామి, వడ్డేపల్లి ఎల్లయ్య ,కందగట్ల గణేష్, పిల్లల మర్రి లక్ష్మయ్య, సంకోజు నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు

**రానున్న ఎన్నికలలో గెలిచేది కాంగ్రెస్సే**

**ఆర్మూర్, విశాల భారతి:** ఆర్మూర్ నియోజకవర్గంలో గెలిచేది కాంగ్రెస్ పార్టీ అని ఎమ్మెల్యే అభ్యర్థి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి అన్నారు. గ్రామాలలోని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉంటామని లిఖితపూర్వకంగా రాసి ఇచ్చారు. నందిపేట్ మండలంలోని దత్తాపూర్, కౌల్పూర్, జోజిపేట్, గ్రామాలలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులను తరిమికొట్టే రోజులు ఆసన్నమైనాయని అన్నారు. ప్రచారంలో ఏ గ్రామానికి వెళ్లిన చేతు గుర్తుకు ఓటు వేసి వినయ్ రెడ్డిని గెలిపించుకుంటామని ప్రజలు స్వచ్ఛందంగా కోరుకుంటున్నారని తెలిపారు. ఆర్మూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు ప్రజల నుండి పూర్తి మద్దతు లభిస్తుంది. మంగళవారం పల్లుట్ట నుండి నంది విగ్రహం వరకు యువకులు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ తీశారు. దాదాపు 200 మంది కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో వచ్చిన వారికి తగిన గుర్తింపు ఇస్తామని వినయ్ రెడ్డి తెలిపారు.



# శాలిగౌరారం మండలంలో బిఆర్ఎస్ పార్టీకి షాక్

**కాంగ్రెస్ లోకి కొండారం సర్పంచ్, వల్లాల ఎంపిటిసి**

**శాలిగౌరారం,విశాలభారతి:** ఎన్నికలకు సమయం ఆసన్నమైన వేల రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. శాలిగౌరారం మండలం లోని వల్లాల గ్రామానికి చెందిన ఎంపిటిసి మాదగోని కవిత రామలింగయ్య, 1 వ వార్డు జోలం పద్మ రమేష్, బి ఆర్ ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గుండ్లపల్లి శంకర్ లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కందాల సమరం రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి ఎంపీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సమక్షంలో పార్టీ లో చేరారు. అదే విధంగా మండలం లోని పెర్క కొండారం గ్రామ సర్పంచ్ మాచర్ల మైసమ్మ. కృష్ణ, బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు శానాల యుగంధర్ రెడ్డి, గొర్ల సహకారం సంఘం జిల్లా డైరెక్టర్ నూక భద్రయ్య, మాజీ ఎంపిటిసి గందమల్ల అనంత లక్ష్మి రాములు, 2 వ వార్డు సభ్యులు మంగదుడ్ల ఉమారాణి, బైరెడ్డి శేఖర్ రెడ్డి, నంద్యాల అంజిరెడ్డి లు నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి,వల్లాల సర్పంచ్ షేక్ ఇంతియాజ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటికి కాంగ్రెస్

**నారాయణఖేడ్, విశాల భారతి:** ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణఖేడ్ మండలం పోతన్ పల్లి గ్రామం పంచాయతీలో మహిళా నాయకులు, అక్క చెల్లమ్మలతో కలిసి ఇంటింటికి సంజీవ్.. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్లోల అనుపమ సంజీవ రెడ్డి సమావేశంలో మాట్లాడుతూ.. సబ్బండ వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేసిందని మునుముందు మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళా నాయకులు, కార్యకర్తలు శంకరయ్య, స్వప్న గ్రామ సర్పంచ్, పల్లవి పరుశరామ్ రాథోడ్ సర్పంచ్, శంకరమ్మ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు, గ్రామ మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛ ఆర్మూర్ గా నిర్మిస్తా

**ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బిజెపి అభ్యర్థి పైడి రాకేష్ రెడ్డి**

**ఆర్మూర్, విశాల భారతి:** ఆర్మూర్ నియోజకవర్గన్ని స్వచ్ఛ ఆర్మూర్ గా నిర్మిస్తానని, అవినీతి రహితంగా పరిపాలన అందిస్తానని ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి అభ్యర్థి పైడి రాకేష్ రెడ్డి మంగళవారం నందిపేట్ మండలంలోని మాయాపూర్, ఉమ్మెడ, బాద్గుణ గ్రామంలో ప్రచారంలో పాల్గొన్నారు. మాయాపూర్ గ్రామంలో మౌలిక సదుపాయాలను కల్పిస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని బీసీ ముఖ్యమంత్రి కింద ఎమ్మెల్యేగా గెలిచి పనిచేస్తానని అన్నారు. బిజెపి అంటేనే ధర్మం.. ధర్మం అంటేనే బిజెపి అని ప్రచారంలో అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూతం సాయి రెడ్డి, శివ, పురుషోత్తం రెడ్డి, మాయాపూర్ బూత్ అధ్యక్షులు గుడ్డోల్ల ముత్యం, కసిరే సతీష్, కుంటికూర ముత్యం, జి. నరేష్, మధు, పుంటికూర ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలు అందించిన ఏకైక పార్టీ బిఆర్ఎస్

**ఆర్మూర్, విశాల భారతి:** సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో బిఆర్ఎస్ పార్టీ వెనుకాడ లేదని మంగళవారం ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా ఉమ్మెడ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జీవన్ రెడ్డి అన్నారు. యువకులు బైక్ ర్యాలీలతో మహిళలు మంగళహారతులు డీజే సౌండ్ లతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడ పంచగూడ బ్రిడ్జి నిర్మాణానికి 120 కోట్లు వెచ్చించి నిర్మించనాని తెలిపారు. ఉమ్మెడ గ్రామానికి వస్తున్న పింఛన్లను మంజూరైన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించారు. చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులు చేసినటువంటి సంక్షేమ పనులు కంటికి కనపడడం లేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాముడ పోశెట్టి, ఎంపీటీసీ మక్కూర్ మనోజ్ రావు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మచ్చర్ల సాగర్, లిఫ్ట్ చైర్మన్ ఓంకార్, మాజీ సర్పంచ్ రావుల సురేష్, గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పరి భూమేశ్వర్, టిఆర్ఎస్ నాయకులు మీసాల సుదర్శన్ , ఉల్లి శ్రీనివాస్ గౌడ్, మేరుగు సుభాష్ గౌడ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ధరణి పోర్టల్ పేదవాళ్ల భూములు లాక్కోవడానికి కేసీఆర్ ప్లాన్

**నారాయణఖేడ్, విశాల భారతి:** డబుల్ బెడ్ రూమ్ ల పేరు చెప్పి రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్, నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ప్రజల్ని మోసం చేశారని, తెలంగాణ రాష్ట్రంలో ధరణి పోర్టల్ ఒక దరిద్రంగా దాపురించిందని కాంగ్రెస్ అభ్యర్థి పట్లోల సంజీవరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో సురేష్ కుమార్ షెట్కార్ ఇంట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐసిసి నేతలు, మాజీ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ కలిసి మాట్లాడారు. పదేండ్ల కిందట సీఎం కేసీఆర్ ఇందిరమ్మ ఇండ్లను అగ్గిపెట్ట ఇండ్లని అల్లుడు వస్తే ఎక్కడ ఉండాలే, పేదవాళ్లు గౌరవంగా బతికేదెట్ల అని కట్టుకథలు చెప్పి తెలంగాణ ప్రజల్ని మోసం చేశాడన్నారు. ధరణి పోర్టల్ తో పేదలకు దారుణంగా అన్యాయం జరిగిందని, పేదవారి భూములను బలవంతంగా లాక్కోవడానికి ధరణి పోర్టల్ ను ఒక అస్త్రంగా బడాబాబులు, ఎమ్మెల్యేలు, ఉపయోగిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న 6 గ్యారంటీలతో పాటు రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు ఓకే దఫాలో మాఫీ చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని గెలిపించండి



**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ పట్టణంలో ఇంటింటికి, షాప్ షాప్ కు తిరుగుతూ కాంగ్రెస్ ని గెలిపించాలి అని ప్రచారం నిర్వహిస్తూ చెయ్యి గుర్తుకే ఓటు వేయాలని గిరిజా శేట్కర్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి అనుపమ సంజీవరెడ్డి పాల్గొన్నారు.



# ఖేడ్ లో బిజెపి గెలుపు ఖాయం

**నారాయణఖేడ్, విశాల భారతి:** మీ బిడ్డనై మీ గడపకు వచ్చాను. నన్ను వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీతో దీవించి ఆశీర్వదించాలని ఖేడ్ బీజేపీ పార్టీ అభ్యర్థి జెనవాడే సంగప్ప ప్రజలను కోరారు. బుధవారం కంగ్టి మండలంలోని పలు గ్రామాల్లో అయన సుడిగాలి పర్యటన చేస్తూ ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడపకు తిరుగుతూ బీజేపీ పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బంపర్ మెజార్టీతో గెలిపించాలన్నారు. 70ఏళ్లుగా మూడు కుటుంబాలే ఖేడ్ ఎలుతున్నాయని.. అవినీతి, అక్రమాలు అరాచకాలు చేశారే తప్ప యువతను, పేద ప్రజలను పట్టించుకోలేదని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ లీడర్లను తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో కుటుంబ పాలనను తరిమికొట్టాలని అన్నారు. తనను గెలిపిస్తే నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు పరిశ్రమలు తెస్తానని సంగప్ప హామీ ఇచ్చారు.

## బిఆర్ఎస్ ప్రచారంలో పాల్గొన్న చైర్మన్ రుబిన నజిబ్



**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ మున్సిపాలిటీలో చైర్మన్ రుబిన నజిబ్ ఇందిరా నగర్ కాలనీ పోచమ్మ గుడిలో పూజలు నిర్వహించి.. ఇంటింటికి ప్రచారం చేస్తూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. వైస్ చైర్మన్ పరశురాం, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# కర్ణాటకలో చేసి చూపించాం.. ఇక్కడా మాట నిలబెట్టుకుంటాం

- పథకాలు అమలు చేస్తున్నామో లేదో వచ్చి చూడాలంటే కేసీఆర్ ముఖం చాటేశారు
- బీఆర్ఎస్ అబద్దాలు నమ్మొద్దు..
- కాంగ్రెస్‌ను గెలిపించాలని పిలుపు
- కర్ణాటక ఆరోగ్య శాఖ మంత్రి దినేష్ గుండురావు



**తొర్రూరు,విశాలభారతి:** కర్ణాటకలో కాంగ్రెస్ హామీలు నెరవేర్చడం లేదని, తెలంగాణలో ఏం అమలు చేస్తుందంటూ బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని కర్ణాటక ఆరోగ్యశాఖ మంత్రి దినేష్ గుండురావు మండిపడ్డారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. కర్ణాటక పీసీసీ జనరల్ సెక్రెటరీ డాక్టర్ గుర్రపు నాయుడు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, పార్లమెంట్ ఇన్చార్జి శోభారాణి లతో కలిసి కర్ణాటక మంత్రి దినేష్ గుండురావు మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ....కర్ణాటకలో హామీలు అమలవుతున్నాయో లేదో వచ్చి చూడాలని కేసీఆర్‌ను ఆహ్వానిస్తే ముఖం చాటేశారని.. పైగా అబద్ధాలు ప్రచారం చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. కర్ణాటకలో తాము ఇచ్చిన 'గ్యారంటీ' హామీలను అమల్లోకి తెచ్చామని.. తెలంగాణలోనూ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని ప్రకటించారు. కర్ణాటకలో మేం ఇచ్చిన ఐదు గ్యారంటీల్లో 4 గ్యారంటీలు 2 నెలలుగా అమలవుతూనే ఉన్నాయని, యువనిధి పథకాన్ని జనవరిలో మొదలు పెడుతున్నామన్నారు. మేం ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అన్ని పథకాలను అమలు చేస్తుంటే ఇక్కడి సీఎం అబద్దాలు ప్రచారం చేస్తున్నారన్నారు.మేం అమలు చేస్తున్న పథకాలు నిజమో కాదో తెలుసుకునేందుకు రమ్మని పిలిస్తే ముఖం చాటేస్తున్నారన్నారు. కర్ణాటకలో విద్యుత్ సరఫరాపై దుష్ప్రచారం చేస్తున్నారని, రైతులకు అక్కడ నాణ్యమైన విద్యుత్ అందుతుందని తెలిపారు. బీఆర్ఎస్ నేతల దుష్ప్రచారాన్ని నమ్మవద్దన్నారు. కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. తెలంగాణలో కుటుంబ పాలన కొనసాగుతుందని,అధికారం కేసీఆర్ ఫ్యామిలీ కంట్రోల్ చేస్తుందన్నారు. రెవెన్యూ లోటు ఉన్న కర్ణాటకలో విజయవంతంగా పథకాలు అమలు చేసినప్పుడు తెలంగాణలో ఎందుకు సాధ్యం కాదన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మారుస్తున్న కేసీఆర్ ను గద్దెదించాల్సిన అవసరం ఉందన్నారు.తెలంగాణలో కేసీఆర్ గొప్పలు చెప్పడం తప్ప చేసిందేమీలేదన్నారు. బీసీలకు 34శాతంగా ఉన్న రిజర్వేషన్లను 23 శాతానికి తగ్గించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. సీఎం కేసీఆర్‌కు అవినీతి డబ్బులతో ఎన్నికలకు వెళ్లడం అలవాటని, ఈసారి ఆయన ప్రయత్నాలు ఫలించవన్నారు. ప్రజలు ఆయనకు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. తెలంగాణలో ప్రజల స్పందన చూస్తుంటే కేసీఆర్ ఓడిపోవడం ఖాయమని తేలిపోతోందన్నారు. ప్రజలు 30వ తేదీ కోసం ఎదురుచూస్తున్నారన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ వేరు కాదని, బీజేపీకి బీఆర్ఎస్ బీ టీంగా పనిచేస్తోందన్నారు. దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు. తెలంగాణలో బీసీ డిక్లరేషన్ కచ్చితంగా అమలు చేసి తీరుతామన్నారు.పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. యువ ప్రతినిధులను అసెంబ్లీకి పంపించాలని కోరారు.పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్,కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుంచు సంతోష్ లు మాట్లాడుతూ. పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి ఓడితే అమెరికాకు వెళుతుందని గులాబీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని, అదంతా వట్టి బూటకమన్నారు. మంత్రి దయాకర్ రావు ఓడిపోయాక అమెరికాకు వెళ్లి రెస్ట్ తీసుకోవడం ఖాయమన్నారు.యశస్విని రెడ్డి అభ్యర్థిత్వం పై కోర్టు మెట్లెక్కిన బీఆర్ఎస్ నాయకులకు న్యాయస్థానం మొట్టికాయలు వేసిందని, ఓటు వివాదం పిటిషన్ ను హైకోర్టు డిస్మిస్ చేసిందని గుర్తు చేశారు. పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధంలేని బీఆర్ఎస్ కోవర్ట్ ఎర్రం రెడ్డి తిరుపతిరెడ్డి నిజాయితీకి మారుపేరైన యశస్విని ఝాన్సీ రెడ్డి పై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు నిరంజన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి చిలువేరు కృష్ణమూర్తి, అచ్చిరెడ్డి, రవి నాయక్, అశోక్ రెడ్డి, మల్లేశం గౌడ్, కుమారస్వామి, మహిళ బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష, మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు..

# ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణ

**సీఐ మహేందర్ రెడ్డి**



**మందమర్రి టౌన్, విశాల భారతి:** ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో స్వేచ్ఛగా ఎన్నికలు జరుపుకోవాలని మందమర్రి సీఐ మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఉత్తర్వుల మేరకు, మంచిర్యాల జిల్లా డిసిపి సుధీర్ రామ్ నాథ్ కేకన్, బెల్లంపల్లి సబ్ డివిజన్ ఏసీపీ సదయ్య ఆదేశాల మేరకు మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాబోయే అసెంబ్లీ ఎలక్షన్స్ సందర్భంగా ప్రజలందరూ తమ ఓటు హక్కుని నిర్భయంగా సద్వినియోగం చేసుకునే విధంగా ఆటోస్టాండ్ నుండి శ్రామిక నగర్, ప్రసన్నాంజనేయ నగర్, ఓల్డ్ అంగడి బజార్, గొల్లవాడ, రాంపూర్ ఏరియల మీదుగా తిరిగి ఆటో స్టాండ్ వరకు దేవాపూర్ గ్రామంలో 50 మంది మందమర్రి సర్కిల్ పోలీస్ సిబ్బంది, మహిళా బెటాలియన్ ఫోర్స్ తో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పోలీస్ లు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారని భరోసా కల్పించడం కోసం ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని సీఐ తెలిపారు. కవాతు కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి, దేవాపూర్ ఎస్సై ఆంజనేయులు, కాసిపేట ఎస్సై గంగారాం, మందమర్రి ఎస్సై చంద్రకుమార్, రామకృష్ణాపూర్ ఎస్సై హరిశేఖర్, స్వరూప్ రాజ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# హుస్నాబాద్ గడ్డ మీద కమలం జెండా ఎగరవేద్దం

**బొమ్మ వెంకన్న తనయుడిగా వస్తున్నా ఆశీర్వదించండి**



**చిగురుమామిడి, విశాల భారతి:** హుస్నాబాద్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి చిగురుమామిడి మండలంలోని రేకొండ బొమ్మనపల్లి, ఉల్లంపల్లి, కొండాపూర్, నవాబుపేట, సుందరగిరి గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా ఎంపీ బండి సంజయ్ ఆశీస్సులతో హుస్నాబాద్ ప్రజల కష్టాలను తీర్చడానికి మీ ముందుకు వస్తున్నాను అని అన్నారు. దళితులకు మూడు ఎకరాలు భూమి ఇస్తానన్నాడు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానన్నాడు. ప్రతి ఇండ్లు లేని నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానన్నాడు. రాష్ట్రములో ఎక్కడన్నా ఎవరన్నా బాగుపడ్డారు అంటే అది కెసిఆర్ కుటుంబం మాత్రమేనని అన్నారు. కాంగ్రెస్ కు ఓటు వేసినట్లయితే కాంగ్రెస్ నుండి గెలిచిన ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మళ్ళీ అమ్ముడుపోయి బిఆర్ఎస్ లో కలవడం జరుగుతుంది. మండల అధ్యక్షులు దుడ్డేల లక్ష్మీనారాయణ, సిద్ధిపేట జిల్లా ఉపాధ్యక్షులు నాగిరెడ్డి విజయపాల్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి పైడిపల్లి శ్రీనివాస్, పోలోజు సంతోష్,బీజేపీ సీనియర్ నాయకులు అచ్చ రవీందర్, ఉపాధ్యక్షులు భునార్ధి మహేందర్, కంది శంకర్ మైనార్టీ మోర్చ అధ్యక్షులు సయ్యద్ షరీఫ్, కిసాన్ మోర్చ అధ్యక్షులు గూల్ల కిష్టయ్య, ఒ బి సి మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు మంద చంద్రయ్య,మాజీ సర్పంచ్ వంగర మల్లేశం,మాజీ ఎంపిటీసీ పైడిపల్లి మల్లేశం,అధికార ప్రతినిధి ఎరుకొండ తిరుపతి,పొన్నం శ్రీనివాస్గెరిపోతుల శ్రీనివాస్,బూత్ అధ్యక్షులు గుళ్ల రాజు,దాసరి సాగర్ రెడ్డి, శ్రీమంతుల వెంకటస్వామి, కిరణ్ కుమార్, పిల్లి తిరుపతి, రాజు,వెంకటేశం,రెడ్డి శ్రీనివాస్, తులైల వెంక్కన్న, కశవేని రమేష్ పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ ప్రభుత్వం నేల కూలాల్సిందే

- మన భవిష్యత్తు మన చేతిలో ఉంది
- ఓటుతో సమాధానం చెబుదాం

**చేవెళ్ల, విశాల భారతి :** చేవెళ్ల నియోజకవర్గం తెలంగాణ ప్రజల భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది. అందరి సంక్షేమం కోసం కాంగ్రెస్ కార్యకర్తలు నడుం బిగించాల్సిన సమయం ఆసన్నమైంది. నిద్రాహారాలు మాని అవినీతి ప్రభుత్వానికి చెక్ పెట్టే సమయం ఆసన్నమైందని ఆ దిశగా కాంగ్రెస్ కార్యకర్తలంతా పనిచేయాలని కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం సీనియర్ నాయకులు సున్నపు ప్రశాంతం పిలుపునిచ్చారు. బుధవారం చేవెళ్ల నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార భాగంలో పాల్గొన్న సున్నపు వసంతం సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. బిఆర్ఎస్ తొమ్మిదేళ్ల పాలనల్లో అవినీతి, అక్రమాలు ,భూకబ్జాలు, పెరిగిపోయాయని, దొరతనం పెరిగిపోయిందని వాటికి స్వస్తి పలకాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ హయాంలోనే సామాన్య జనులకు పూర్తిస్థాయి న్యాయం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ అంటేనే నిరుపేదల పార్టీ అని ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ వంటి మహానుభావులు ప్రజల కోసం ఆసువులు భాషారనే విషయాన్ని అందరూ మర్చిపోవద్దు అన్నారు. నవంబర్ 30వ తేదీన తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రజానీకం మొత్తం బిజెపి,బిఆర్ఎస్ పార్టీలకి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. సోనియా గాంధీ, రేవంత్ రెడ్డి సూచించిన సూచనలను తెలియజేస్తూ కాంగ్రెస్ కార్యకర్తలు ఒక యుద్ధ సైనికుల్లా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చేతి గుర్తుకి ఓటు వేయించి చేవెళ్ల అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి పామేనా భీమ్ భారత్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ పోలీసు శాఖకు ప్రతిష్ఠాత్మకం

- డిఎస్ చౌహాన్
- పోలీసు శాఖతో కలిసి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- అధికారులతో రాచకొండ కమిషనర్ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం



**చౌటుప్పల్, విశాలభారతి:** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాచకొండ కమిషనర్ డిఎస్ చౌహాన్ ఐపిఎస్,యాదాద్రి భువనగిరి జిల్లా వ్యయ పర్యవేక్షకులు మరియు ఎన్నికల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నోటిఫికేషన్ ప్రక్రియ ప్రారంభమైన నాటి నుంచి యాదాద్రి భువనగిరి జోన్ పరిధిలో తీసుకున్న భద్రతా చర్యలు, అవసరమైన చోట్ల ఏర్పాటు చేసిన చెక్ పోస్టులు, అక్రమ నగదు తరలింపు, నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న అక్రమ మద్యం వంటి వాటి మీద నమోదు చేసిన కేసులు మరియు ఎన్నికల బందోబస్తు సంబంధించిన మరియు ఇతర అంశాల గురించి చర్చించడం జరిగింది. రాచకొండ కమిషనర్ శ్రీ డి ఎస్ చౌహాన్ ఐపిఎస్ తో పాటు, సమావేశానికి హాజరైన ఇతర అధికారులు తమ తమ శాఖల తరపున చేపట్టిన కార్యక్రమాలు, తీసుకున్న భద్రతా చర్యల గురించి వివరించడం జరిగింది. కమిషనర్ చౌహాన్ మాట్లాడుతూ రాచకొండ పరిధిలో అవసరమైన అన్ని చోట్ల చెక్ పోస్టులను పకడ్బందీగా, పారదర్శకంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, అక్రమంగా తరలిస్తున్న డబ్బును పట్టుకోవడానికి పకడ్బందీగా తనిఖీలు నిర్వహించామని తెలిపారు. సరైన వివరాలు లేకుండా తరలిస్తున్న పరిమితికి మించిన అక్రమ నగదును ఎక్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ గారి సమక్షంలో సీజ్ చేయించి ప్రొసీజర్ ప్రకారం డిస్ట్రిక్ట్ సర్వెలెన్స్ టీం, ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వెలెన్స్ టీంలు విధుల్లో సక్రమంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో యాదాద్రి డీసిపి రాజేష్ చంద్ర ఐపీఎస్, హనుమంత్ కొండిగ ఐఏఎస్, విపుల్ కుమార్ ఐపిఎస్, రాకేష్ కుమార్ ఐడీఎస్, చౌటుప్పల్ ఏసిపి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# 100 సీట్లతో కాంగ్రెస్‌దే అధికారం

**పీసీసీ స్టార్‌క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

**విశాల భారతి, నల్గొండ:** ఉపాధి పథకం ద్వారా ప్రజలకు పని కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమని 100 సీట్లతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం కనగల్లు మండలంలోని ధర్వేశిపురం, మంచినీళ్ల బావి, చర్లగౌరారం, తేలకంటిగూడెం, తిమ్మన్నగూడెం, వివిధ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంతో ప్రసిద్ధిగాంచిన రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు మీ గ్రామ ప్రజలకు ఎల్లప్పుడు ఉండాలి అని తెలంగాణలో కేసీఆర్ ని గద్దె దింపాలని ధర్వేశిపురం నుంచి మంచినీళ్ల బావి రోడ్డు కోటి రూపాయలతో నేనే వేయించానని గుడి దగ్గర అన్ని సౌకర్యాలు , సబ్ స్టేషన్, ఎస్సీ కాలనీలో రూ. 50 లక్షలతో సీసీ రోడ్డు వేయించానని తెలిపారు. మూడవసారి కేసీఆర్ గెలిస్తే మనవి బానిస బతుకులు అవుతాయని తెలంగాణ రాష్ట్రం రాబందుల పాలయిందని బీఆర్ఎస్ నేతలు ప్రాజెక్టులో స్వాహా చేసిన సొమ్ముతో ఓటర్లను కొనేందుకు చూస్తున్నారని విమర్శించారు. 15 రోజుల్లో ఎమ్మెల్యేగా వస్తానని మీరందరూ కష్టపడి కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిదేటి వెంకటరెడ్డి, దేప కరుణాకర్ రెడ్డి, పాలకూరి సైదులు, నరాల బాబు, సీపీఐ నాయకులు జినుకుంట్ల సోమయ్య, తొరకొప్పుల నాగయ్య, గట్టిగుండ్ల చిన నరసింహ, మాధరి రమేష్, గట్టిగుండ్ల చిన్న ఎల్లయ్య, నకరికంటి రాములు, తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడులో కాషాయం జెండా ఎగరేస్తం

- బీజేపీ అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి
- ప్రచారంలో దూసుకుపోతున్న 'చలమల్ల'

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో :** మునుగోడు గడ్డపై బీజేపీ జెండాను ఎగరేస్తానని బీజేపీ అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆయన నాంపల్లి మండలంలోని గానుగుపల్లిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రచారంలో దూసుకుపోతున్న చలమల్లకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. కాంగ్రెస్‌పార్టీ నాయకులు నల్గొండను నాశనం చేస్తున్నారని విమర్శించారు. మునుగోడు నియోజక వర్గ ప్రజలు తనవెంటే ఉన్నారని కృష్ణారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎవరెన్ని కుట్రలు చేసినా.. మునుగోడు ప్రజలు వారి సొంతబిడ్డనైన తననే ఎమ్మెల్యేగా గెలిపించుకుంటారన్నారు.

**కృష్ణారెడ్డి సతీమణ రజిత ప్రచారం..**



చలమల్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని ఆయన సతీమణి రజిత కూడా బుధవారం నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లింగోజిగూడెంలో ప్రచారం నిర్వహించారు. ముందుగా ఆమె లింగోజిగూడలో ఏర్పాటు చేసిన బీజేపీ ఆఫీస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మునుగోడు బిడ్డ అయిన కృష్ణారెడ్డి ఈ గడ్డకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చారని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లీడర్ల అబద్ధపు మోసపూరిత మాటలు నమ్మకుండా మునుగోడు ప్రజలు కృష్ణారెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.



# బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సింగరేణి దివాలా

**గడ్డం వివేక్ వెంకటస్వామి**

**మందమర్రి టౌన్, విశాల భారతి:** ప్రస్తుత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సింగరేణి దివాలా తీసే పరిస్థితి నెలకొన్నదని కాంగ్రెస్ పార్టీ చెన్నూరు అభ్యర్థి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. ఐఎన్టియుసి, ఏఐటీయూసీ నాయకులతో కలిసి బుధవారం వివేక్ కేకే గనిపై కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంబంధించిన కోట్లాది రూపాయలను సిద్దిపేట సిరిసిల్ల గజ్వేల్ లో నిధులను ఖర్చు పెడుతూ సింగరేణి కాలనీలో మాత్రం మౌలిక వసతులను కల్పించడంలేదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి నూతన భూగర్భ గని ఒక్కటి కూడా ప్రారంభించలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సింగరేణిలో ప్రైవేటీకరణను అడ్డుకుంటామని రాహుల్ గాంధీ స్వయంగా చెప్పడం జరిగిందని గుర్తు చేశారు. తన తండ్రి కాక వెంకటస్వామి కృషి వల్లనే దేశవ్యాప్త బొగ్గు గని కార్మికులకు పెన్షన్, బొగ్గు గని కార్మికుల జీతాల పేరుగుదల మొదలైందని, నష్టాల్లోకి వెళ్లిన సింగరేణి సంస్థను కాపాడిన ఘనత వెంకటస్వామి దని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి సీతారామయ్య, ఐఎన్టియుసి ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, ఏఐటీయూసీ ఏరియా శైలేంద్ర సత్యనారాయణ, కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కాంపెల్లి సమ్మయ్య, కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రామిశెట్టి నరేందర్, కంది శ్రీనివాస్, రామకృష్ణాపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు తేజావత్ రాంబాబు, నాయకులు పుల్లూరు లక్ష్మణ్, వెంకటస్వామి, చంద్రశేఖర్, సదయ్య, రాజేంద్రప్రసాద్, స్వామి, కృష్ణమోహన్, చక్రపాణి, శ్రీకాంత్, తిరుపతి, కాంగ్రెస్ నాయకులు, ఏఐటీయూసీ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



# రాజీనామా దెబ్బకే మునుగోడు గుర్తొచ్చింది

- పదవీ త్యాగం చేస్తేనే రూ. 500 కోట్ల అభివృద్ధి
- కాంగ్రెస్‌పార్టీ మునుగోడు అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

fమునుగోడు అభివృద్ధి కోసం అసెంబ్లీలో గొంతు పోయేలా మొత్తుకున్నా పట్టించుకోని ప్రభుత్వంపై, రాజీనామా అస్త్రాన్ని ప్రగతి భవన్ వైపు విసిరికొట్టడంతో ప్రభుత్వానికి, కేసీఆర్‌కు మునుగోడు గుర్తుకు వచ్చిందని, నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ. 500 కోట్లు శాంక్షన్‌చేశారని, మీకోసం కొట్లాడి పదవి త్యాగం చేసిన నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలని మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కోరారు. బుధవారం నాంపల్లి మండలంలోని నేరెళ్లపల్లి, దామెర, నెవిళ్ళగూడెం, స్వాములవారి లింగోటం, పెద్దాపురం, రాందాస్ తండా, జాన్ తండా, నరసింహుల గూడెం గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేండ్ల నుంచి నియంత పాలన కొనసాగిస్తున్న కేసీఆర్‌మీద పోరాడమని కాంగ్రెస్ పార్టీ నుంచి 18 మంది ఎమ్మెల్యేలను అసెంబ్లీకి పంపిస్తే 12 మందిని సంతలో గొర్రెల్లా కొన్నారని అన్నారు. నేను వాళ్ల లాగా అమ్ముడు పోయే వ్యక్తిని కాదు, మీ కుటుంబ సభ్యున్ని మీకోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం గిర్ర గీసి కొట్లాడిన ప్రభుత్వం పట్టించుకోలేదని, అలాంటి ప్రభుత్వాన్ని గద్దె రించడానికి ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీగా అవకాశం ఇచ్చి బిఆర్ఎస్ కు బుద్ధి చెప్పాలని కోరారు.పదవి త్యాగం చేసి మునుగోడు ఆత్మగౌరవం కోసం పోరాటం చేసి మునుగోడు పేరును దేశమంతా తెలిసేలా చేశాను...బిజెపికి అమ్ముడుపోయానని బదనాం చేశారు.. అమ్ముడు పోతే అక్కడే ఉండాలి కానీ కాంగ్రెస్ పార్టీకి ఎలా వస్తానని ప్రజలకు అర్ధమయిందన్నారు.పది సంవత్సరాలు,, రెండుసార్లు కేసీఆర్ కి ఓటేశారు మీ గ్రామంలో ఎవరికైనా ఇల్లులు వచ్చాయా...ఎవరికైనా కొత్త రేషన్ కార్డు వచ్చిందా.. నేను నా రాజీనామా అస్త్రాన్ని సంధిస్తే ప్రగతిభవంలో పండుకున్న నాయకులందరూ మునుగోడు ప్రజల కాళ్ళ దగ్గరికి వచ్చారు..మర్రిగూడకు హరీష్, గట్టుపల్ కి కేటీఆర్,, లెంకలాపల్లికి కెసిఆర్ వచ్చాడన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని,కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో మహిళలకు పెద్దపీట వేసింది .ప్రతి మహిళకు నెలకు 2500 ఇస్తుంది, ఇంటి స్థలం ఉన్న పేదలకు ఐదు లక్షల రూపాయలు,ఆసర పింఛన్ 2000 నుండి 4వేలకు పెంపు, మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం లాంటి మరెన్నో పథకాలు పెట్టింది.లక్షల కోట్లు దోచుకుంటున్న కేసీఆర్ గురించి చెప్పాలంటే తెలంగాణ రాష్ట్ర ప్రజానీకం ఒక తాటి మీదికి రావాల్సిన అవసరం ఉందని అన్నాడు. ఒకసారి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వండి. కాంగ్రెస్ పార్టీ అందరి పార్టీ, మన ప్రభుత్వం వచ్చిన తర్వాత సిద్దిపేట, సిరిసిల్లకు దీటుగా అభివృద్ధి చేసి చూపిస్తానని చెప్పారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన టిఆర్ఎస్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్ల తోపాటు, వంద మంది కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరారు. వీరికి కండువాలు కప్పి పార్టీలోకి రాజగోపాల్ రెడ్డి ఆహ్వానించారు.



# బండారి లక్ష్మారెడ్డికి శ్రీ తిరుమల హార్మోని అపార్ట్మెంట్స్ సంపూర్ణ మద్దతు

**ఉప్పల్ ,విశాలభారతి:** ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ లోని శ్రీ తిరుమల హార్మోని అపార్ట్మెంట్స్ కి విచ్చేసిన ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి , కాలనీ ప్రెసిడెంట్ చరణ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసిన కాలనీ వాసులు,పుష్పగుచ్ఛంతో ఘనంగా స్వాగతం పలికారుఈ నేపథ్యంలో కెసిఆర్ నాయకత్వంలో ఉప్పల్ నియోజకవర్గం చాలా అభివృద్ధి చెందిందంటూ, మరింత అభివృద్ధి చెందాలంటే,బండారి లక్ష్మారెడ్డి లాంటి నిత్యం పేద ప్రజల కోసం ఆరాటపతూ, అత్యవసర పరిస్థితుల్లో వెళ్ళిన వారిని ఆదుకునే గొప్ప మనసున్న వ్యక్తి, తమ ఉప్పల్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా రావాలని బలంగా కోరుకుంటూ ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ, కారు గుర్తుకు ఓటేసి, భారీ మెజారిటీతో బండారి లక్ష్మారెడ్డి నీ గెలిపిస్తామంటూ తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు,డివిజన్ ప్రెసిడెంట్ కాసం మహిపాల్ రెడ్డి, విష్ణు, సుబ్బారావు, మురళి పంతులు, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.



# బండారి లక్ష్మారెడ్డికి భారీగా పెరుగుతున్న ఓటు బలం

**ఉప్పల్ ,విశాలభారతి:** చర్లపల్లి డివిజన్, నాగార్జున నగర్ కాలనీకి విచ్చేసిన బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి , కాలని అధ్యక్షులు బండి నర్సింగ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో, కాలనీ వాసులు, మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి, బిఆర్ఎస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూనే, తమ కాలనీలో ఉన్న సమస్యలన్నీ బండారి లక్ష్మా రెడ్డి కి విన్నవించారు. వారి సమస్యలన్నీ ఓపికగా విన్నటువంటి బండారి లక్ష్మారెడ్డి , రేపు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే, మీ కాలనీకి నాతోపాటు అధికారుల్ని తీసుకొచ్చి దగ్గరుండి డ్రైనేజీ, రోడ్లు,పార్క్ డెవలప్మెంట్ , సీసీ కెమెరాల ఏర్పాటు చేపిస్తానని, అందుకు ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి తనని భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారుఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ అధ్యక్షులు డప్పు గిరిబాబు, సీనియర్ నాయకులు మహేష్‌గౌడ్, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, రఫీ, కాలనీ జనరల్ సెక్రెటరీ అప్పారావు, ట్రెజరర్ వెంకటేష్ , వైస్ ప్రెసిడెంట్ తోట వెంకన్న, విజయభాస్కర్, జాయింట్ సెక్రెటరీ విష్ణు సాయి ప్రసాద్, జగన్మోహన్ రెడ్డి, కాలనీ డైరెక్టర్ తిరుపతి యాదవ్, కాలనీ అడ్వైజర్స్ పిట్టల నాగరాజు గారు కృష్ణ, కాలనీవాసులు లక్ష్మీకాంతయ్య, చిత్తయ్య , కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కొండల్ రెడ్డి, సయ్యద్ సాదిక్, బాలు, యాదగిరి, విమల, మరియు కాలనీవాసులు పాల్గొన్నారు


విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com
8
గురువారం,
16.11. 2023
హైదరాబాద్
vishalabharathi Telugu Daily



## డిసెంబర్ 1న ధూత

విక్రమ్ కె కుమార్ దర్శకత్వంలో నార్త్‌స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రై.లి బ్యానర్‌పై శరత్ మరార్ నిర్మించిన సిరిస్ 'ధూత'. సూపర్ నేచురల్ సస్పెన్స్ థ్రిల్లర్‌లో నాగ చైతన్య అక్కినేని ప్రధాన పాత్ర పోషించారు. పార్వతి తిరువోతు, ప్రియా భవాని శంకర్, ప్రాచీ దేశాయ్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. ప్రపంచవ్యాప్తంగా 240 దేశాల్లోని ప్రైమ్ మెంబర్స్ కు డిసెంబర్ 1 నుంచి ప్రైమ్ వీడియోలో తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళంలో సిరీస్‌లోని మొత్తం ఎనిమిది ఎపిసోడ్‌లు ప్రసారం కానున్నాయి. ముంబై నవంబర్ 15, 2023 భారతదేశంలో అందరూ ఇష్టపడే ఎంటర్‌టైన్మెంట్ డెస్టినేషన్ ప్రైమ్ వీడియో, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న తెలుగు ఒరిజినల్ సూపర్‌నేచురల్ సస్పెన్స్-థ్రిల్లర్ 'ధూత' ప్రీమియర్ తేదీని ప్రకటించింది. ఈ సిరిస్ కు విక్రమ్ కె. కుమార్ దర్శకత్వం వహించారు. నార్త్ స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రై.లి. బ్యానర్‌పై శరత్ మరార్ నిర్మించారు. 'ధూత' నాగ చైతన్య అక్కినేని నటిస్తున్న తొలి వెబ్ సిరిస్. ఇందులో సక్సెస్ ఫుల్ జర్నలిస్ట్ సాగర్ పాత్రను పోషిన్నారు. తనకి కొన్ని ఊహించిన సంఘటనలు, మిస్టీరియస్ మరణాల, అతీంద్రియ సంఘటనలు ఎదురై, అతని కుటుంబంపై నీడలా వెంటాడుతాయి. ధూత ప్రైమ్ మెంబర్‌షిప్‌కి లేటెస్ట్ ఎడిషన్. ఇండియాలో ప్రైమ్ మెంబర్‌లు అన్నీ ఒకే మెంబర్‌షిప్‌లో కేవలం సంవత్సరానికి ₹1499కి సేవింగ్, సౌలభ్యం, వినోదాన్ని పొందుతారు.

## టాలీవుడ్ లో మిల్కీబ్యూటీ పరిస్థితి ఏంటి?



మిల్కీబ్యూటీ టాలీవుడ్ లో ఏ రేంజ్ లో చక్రం తిప్పిందో చెప్పాల్సిన పనిలేదు. సీనియర్ హీరోల నుంచి ఆ తర్వాత తరం నటులు.... యంగ్ హీరోల వరకూ అందరితో తెరను పంచుకుంది. 15 ఏళ్ల పాటు పరిశ్రమలో తిరుగులేని నాయికగా కొనసాగింది. ఇదే క్రమంలో ఇతర భాషల్లోనూ సినిమాలు చేసింది. అటుపై అవకాశాలు తగ్గడంతో ఐటం భామగానూ మారింది. బడ్జెట్ సినిమాల్లో సైతం నాయికగా నటించింది. మరి తాజాగా టాలీవుడ్ లో తమన్నా పరిస్థితి ఏంటి? ఆమె ఎన్ని సినిమాలు చేస్తుంది? అంటే చేతిలో తెలుగు అవకాశాలేవి లేనట్లే కనిపిస్తుంది. గడిచిన మూడేళ్లలో తమన్నా కేవలం రెండు..మూడు తెలుగు సినిమాలే చేసింది. 'ఎఫ్-3' తర్వాత 'గుర్తుందా శీతాకాలం'..'భోళా శంకర్' చిత్రాల్లోనే నటించింది. హిందీ.. తమిళ్ లో మాత్రం కొన్ని సినిమాలు చేసింది. మొత్తంగా 2022-23 లో తమన్నా మార్క్ ఏం కనిపించలేదనే చెప్పాలి. ఇక తమన్నా రూపంలో సైతం చాలా మార్పులొచ్చాయి. కొన్ని రకాల విమర్శలు కూడా తెరపైకి వస్తు న్నాయి. అలాగే విజయ్ వర్మతో డేటింగ్ లోనూ ఉంది. వివాహ బంధంతో ఓ ఇంటిది కాబోతుందని ప్రచారం సాగుతోంది. మరి ఇలాంటి తరుణంలో తమన్నా మళ్లీ తెలుగు సినిమాల్లో బౌన్స్ బ్యాక్ కాగలదా? అంటే అంత వీజీ కాదనే తెలుస్తోంది. తమన్నా ఇప్పడా ఛరిష్మాని కోల్పోయిందనే విమర్శ వినిపిస్తుంది. కొత్త భామల నుంచి పోటీని తట్టుకునేందుకు ఇన్ స్టా వేదికగా రకరకాల జిమ్ములు ప్లే చేస్తున్నా! అవేవి మార్కెట్ లో వర్కౌట్ అవ్వడం లేదు. తమన్నా బ్యూటీని ఒకప్పుడు ఎంతగా ఆకాశానికి ఎత్తేసారో? ఇప్పుడదే స్థాయిలో విమర్శలు ఎక్కుపెడుతున్నాయి. సీనియర్ నాయికల్లో కొంత మంది తప్ప అందరూ బౌన్స్ బ్యాక్ కావడం కష్టమని నిపుణులు భావిస్తున్నారు. మరి తమన్నా ఆ ఎనాలసిస్ ని బ్రేక్ చేసి బౌన్స్ బ్యాక్ అవుతుందా? అన్నది చూడాలి.



## 17న స్పార్క్ లైఫ్

విక్రాంత్ ఈ సినిమాతో హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన సినిమా 'స్పార్క్ లైఫ్'. మెహరీన్, రుక్సర్ థిల్లాన్ హీరోయిన్స్. ఈ చిత్రానికి కథను అందిస్తూ స్క్రీన్ ప్లేను అందించారు విక్రాంత్. డెఫ్ ఫ్రాగ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై లీల ఈ చిత్రాన్ని నిర్మించారు. నవంబర్ 17న ఈ చిత్రం రిలీజ్ అవుతుంది. మంగళవారం ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లో జరుగుతుంది. ఈ సందర్భంగా... పీపుల్ మీడియా టి.జి.విశ్వప్రసాద్ మాట్లాడుతూ ''విక్రాంత్ నాకు మూడు నాలుగు నెలల నుంచి పరిచయం. మొదటి సినిమాతోనే విక్రాంత్ చేసిన రిస్క్, ఎక్స్‌పెరిమెంట్ నాకు ఎంతో నచ్చింది. తనకు సినిమాపై మంచి అవగాహన ఉంది. భవిష్యత్తులో తను మరిన్ని సినిమాలు చేస్తారని అనుకుంటున్నాను'' అన్నారు. డైరెక్టర్ హరీష్ శంకర్ మాట్లాడుతూ ''స్పార్క్ ఎంటైర్ టీమ్‌కు ముందుకు అభినందనలు తెలియజేస్తున్నాను. గే విక్రాంత్, లీలాగారు చాలా కష్టపడి ప్యాషన్‌తో ఇండస్ట్రీకి వస్తున్నారు. వారికి టాలీవుడ్ ఇండస్ట్రీ వెల్‌కమ్ చెబుతుంది. అందరికీ ఆల్ ది బెస్ట్. టీజర్, ట్రైలర్ రాకింగ్‌గా ఉన్నాయి. నవంబర్ 17న ఈ మూవీ వస్తుంది. సినిమాను థియేటర్స్‌లో చూడాలనుకుంటున్నాను'' అన్నారు. డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ ''నేను ఓసారి ఫ్లైట్‌లో వెళుతున్నప్పుడు రుక్సర్ ఈ మూవీలోని ఏమా అందం సాంగ్‌ను నాకు చూపించింది. కొత్త హీరోపై ఇంత ఖర్చు పెట్టి చాలా బాగా సాంగ్ చేశారే అనిపించింది. విక్రాంత్ హీరోగా మారి, తనే కథ రాసుకుని సినిమా చేశాడు. తప్పకుండా సినిమాను చూసి పెద్ద హిట్ చేస్తారని అనుకుంటున్నాను. హేషం మ్యూజిక్ ఈ మధ్య ఎక్కువగా వింటున్నాం. తక్కువ కాలంలోనే తన మ్యూజిక్ మాస్‌లోకి వెళ్లింది. స్పార్క్ పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నాను'' అన్నారు. నిర్మాత లీల మాట్లాడుతూ ''నాకు ముందు సినిమా గురించి అవగాహన లేదు. ప్రారంభంలో నేను డే అండ్ నైట్ సెట్స్‌లోనే ఉండేదాన్ని. ప్రాసెస్ అర్థం చేసుకున్న తర్వాత రిమోట్ కూడా హ్యాండిల్ చేయవచ్చునని ట్రై చేశాను. వర్కవుట్ అయ్యింది. నాకు నా టీమ్ కూడా సపోర్ట్ చేసింది. సుహాసిని, నాజర్, మెహరీన్, రుక్సర్ సహా అందరూ సపోర్ట్ చేశారు. టీమ్‌లోని ప్రతీ ఒక్కరూ నా మూవీ అని భావించి స్పార్క్ మూవీ చేశారు. సినిమా చూశాను. చాలా బాగా వచ్చింది. నవంబర్ 17న రిలీజ్ అవుతున్న సినిమా అందరికీ నచ్చుతుంది'' అన్నారు.

## ఇండియాలో ఈ టైపు క్యారెక్టర్, కథతో ఎవరూ సినిమా చేయలేదు

**- పాయల్ రాజ్‌పుత్**

'ఆర్‌ఎక్స్ 100' సినిమాతో తెలుగు సినిమా పరిశ్రమకు పరిచయమైన కథానాయిక పాయల రాజ్‌పుత్. తెలుగుకు తనను పరిచయం చేసిన అజయ్ భూపతి దర్శకత్వంలో మళ్ళీ ఆమె నటించిన సినిమా 'మంగళవారం'. ఆమెకు జోడీగా 'రంగం' ఫేమ్ అజ్మల్ అమీర్ నటించారు. అజయ్ భూపతికి చెందిన 'ఏ' క్రియేటివ్ వర్క్స్ సంస్థతో కలిసి ముద్ర మీడియా వర్క్స్ పతాకంపై ఎం. సురేష్ వర్మతో కలిసి స్వాతి రెడ్డి గునుపాటి నిర్మించిన చిత్రమిది. నవంబర్ 17న తెలుగు, తమిళ, కన్నడ, హిందీ, మలయాళ భాషల్లో సినిమా విడుదలవుతోంది. ఈ సందర్భంగా పాయల్ మీడియాతో మాట్లాడారు. ఆ విశేషాలు... 'సార్... నాకు ఒక సినిమా ఇవ్వండి. ఒక అవకాశం కావాలి' అని అజయ్ భూపతి వెంట పడ్డాను. 'మంచి క్యారెక్టర్ వస్తే తప్పకుండా ఫోన్ చేస్తా' అని చెప్పారు. చిన్న చిన్న పాత్రలకు నిన్ను తీసుకోలేనని స్పష్టం చేశారు. ఆయనకు నా పొటెన్షియల్, నా ట్యాలెంట్ తెలుసు. ఆయన నుంచి ఫోన్ రాగానే ఓకే చేశా. తెలుగు ఇండస్ట్రీలో ఇది నా టర్నింగ్ పాయింట్, కమ్ బ్యాక్ అవుతుందని ఆశిస్తున్నా. 'మంగళవారం' విడుదలకు ఎంత ఎగ్జైట్ ఫీలవుతున్నానో... అంతే నెర్వస్ కూడా ఉంది. అవుటాఫ్ బాక్స్ సినిమా చేశాం. ఇండియాలో ఈ టైపు క్యారెక్టర్, కథతో ఎవరూ సినిమా చేయలేదు. సినిమా విడుదలకు ఒక్క రోజు మాత్రమే ఉంది. 'మంగళవారం'లో నేను శైలు పాత్రలో నటించా. సినిమా చూశాక ఆ అమ్మాయి మీద మీకు సింపతీ వస్తుంది. సినిమాలో చాలా ఎమోషన్స్ ఉన్నాయి. చాలా సెన్సిటివ్ టాపిక్ డిస్కస్ చేశాం. రెస్పాక్ట్ ఇస్తూ సెన్సిటివిటీతో సినిమా తీశాం. అజయ్ భూపతి గారిని ఈ క్యారెక్టర్ నిజమేనా? అని అడిగా. నేను ఇంటెన్స్, డార్క్ రోల్స్ చేశాను కానీ ఇటువంటి సినిమా, క్యారెక్టర్ చేయలేదు. కథ విన్నాక 'అజయ్ భూపతి గారితో మళ్ళీ పని చేస్తున్నా' అని అమ్మకి ఫోన్ చేసి చెప్పా. 'ఆర్‌ఎక్స్ 100'తో నన్ను పరిచయం చేశారనో... మరొకటో... అమ్మకి ఆయన అంటే చాలా గౌరవం. ఆయన డైరెక్షన్ కూడా ఇష్టం. నా క్యారెక్టర్ చాలా చాలెంజింగ్ రోల్. అందులో నటించడం చాలా కష్టమైంది. రియల్ లైఫ్ లో నాకు, శైలు పాత్రకు 10 పర్సెంట్ కూడా సంబంధం లేదు. ఏం ఆలోచించకుండా ఫ్రీగా షూటింగ్ చేయడానికి రమ్మని చెప్పారు. ఆయనపై నాకు పూర్తి విశ్వాసం ఉంది. చెప్పినట్లు చేశా. సరెండర్ అయిపోయా. క్యారెక్టర్ ఎమోషనల్ జర్నీ కోసం నేను కూడా కొంత రీసెర్చ్ చేశా. అల్లు అర్జున్ గారిని కలిసినప్పుడు బ్లష్ అవుతూ ఉన్నాను. 'పాయల్... నిన్ను చూస్తే గర్వంగా ఉంది. నువ్వు ప్లే చేసిన క్యారెక్టర్ గురించి నాకు తెలుసు. ఆ రోల్ చేయడం అంత ఈజీ కాదు' అని చెప్పారు. ఐయామ్ సో హ్యాపీ.





## 'స్పార్క్' మూవీతో విక్రాంత్ డెబ్యూ హీరోగా, డైరెక్టర్‌గా మెప్పిస్తారు

**హీరోయిన్ మెహరీన్**

విక్రాంత్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన సినిమా 'స్పార్క్ లైఫ్'. మెహరీన్, రుక్సర్ థిల్లాన్ హీరోయిన్స్. ఈ చిత్రానికి కథను అందిస్తూ స్క్రీన్ ప్లేను అందించారు విక్రాంత్. డెఫ్ ఫ్రాగ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై లీల ఈ చిత్రాన్ని నిర్మించారు. నవంబర్ 17న ఈ చిత్రం రిలీజ్ అవుతుంది. ఈ సందర్భంగా హీరోయిన్ మెహరీన్ మీడియా ప్రతినిధులతో ప్రత్యేకంగా మాట్లాడారు.. కొత్తవాళ్లు, ఎక్స్‌పీరియెన్స్‌డ్ ఆర్టిస్టులతో కలిసి పని చేసే క్రమంలో చాలా విషయాలు నేర్చుకుంటాం. స్పార్క్ సినిమాతో హీరోగా, దర్శకుడిగా పరిచయం అవుతున్న విక్రాంత్ .. నాతో కలిసి నటించాలనుందంటూ చెప్పారు. అలాగే మూవీ స్క్రిప్ట్ విన్నాను, నచ్చింది. విక్రాంత్‌గారు స్పార్క్ మూవీ కోసం చేసిన రీసెర్చ్ నన్ను ఆకట్టుకుంది. నా పాత్ర, లుక్ కొత్తగా ఉంటుందని చెప్పారు. నేను ఇంకా సినిమా చూడలేదు. కానీ.. పాటలు చూశాను. నా లుక్, పాటలను తెరకెక్కించిన విధానం నన్నెంతో ఆకట్టుకుంది. విక్రాంత్ తను చెప్పిన మాటను నిలబెట్టుకున్నారని అర్థమైంది. స్పార్క్ మూవీలో నేను లేఖ పాత్రలో కనిపిస్తాను. ఎంతో ఇంపార్టెన్స్ ఉన్న రోల్ నాది. సినిమా నాతోనే స్టార్ట్ అవుతుంది. నాతోనే ఎండ్ అవుతుంది. ఇలాంటి థ్రిల్లర్‌లో నటించటం నాకు కూడా కొత్తగా అనిపించింది. ప్రతీ మనిషి జీవితంలో ఉన్నతి స్థాయికి ఎదగాలనే కలలు కంటుంటారు. నేను కూడా అంతే. కన్న కలలను నిజం చేసుకునే క్రమంలోనే ఎవరైనా ముందుకు వెళతారు. నేను కూడా అంతే. ఈ సినిమాలో నేను చేసిన లేఖ పాత్ర కూడా అలాగే ఉంటుంది. అందుకనే నేను కనెక్ట్ అయ్యాను. యు.ఎస్‌లో జరిగిన కొన్ని నిజ ఘటనలను ఆధారంగా చేసుకుని విక్రాంత్ కథను తయారు చేశారు. కమర్షియల్ ఎలిమెంట్స్‌ను మిక్స్ చేసి థ్రిల్లర్ మూవీగా తెరకెక్కించారు. విక్రాంత్ అమెరికాలో మంచి పొజిషన్‌లో సెటిలయ్యారు. అయితే కూడా తనకు సినిమా చేయాలనే డ్రీమ్ ఉండటంతో దాన్ని పూర్తి చేసుకోవటానికి ఇక్కడకు వచ్చారు. ముందు వేరే డైరెక్టర్ అనుకున్నారు. కానీ.. చివరకు విక్రాంత్ సినిమాను డైరెక్ట్ చేశారు. ఓ వైపు తొలిసారి హీరోగా చేస్తూనే డైరెక్షన్ చేయటం అనేది ఎంతో కష్టంతో కూడుకున్న పని. కానీ విక్రాంత్ ఎంతో హార్డ్ వర్క్ చేసి సినిమాను కంప్లీట్ చేశారు. ఓ డెబ్యూ హీరో ఇంతలా కష్టపడటం మామూలు విషయం కాదు..తను డెబ్యూ హీరోగా, డైరెక్టర్‌గా మెప్పిస్తారు.

## 'రోటి కపడా రొమాన్స్' ఫస్ట్ లుక్



'హుషారు, సినిమా చూపిస్త మావ, మేం వయసుకు వచ్చాం, ప్రేమ ఇష్క్ కాదల్, పాగల్' వంటి యూత్ ఫుల్ చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాత, లక్కీ మీడియా అధినేత బెక్కెం వేణుగోపాల్.. సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం 'రోటి కపడా రొమాన్స్'. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి విక్రమ్ రెడ్డి దర్శకుడు. మంగళవారం ఈ చిత్ర ఫస్ట్ లుక్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఈ ఫస్ట్ లుక్ టైటిల్‌కి తగ్గట్టే వైవిధ్యంగా ఉంది. ఈ ఫస్ట్ లుక్‌లో హీరోలు నలుగురు కూర్చుని తీక్షణంగా ఆలోచిస్తున్నారు. ఇందులో వైజాగ్ బీచ్‌ని తలపిస్తూ.. పెద్ద సైజులో మందు బాటిల్, లైట్ హౌస్, సముద్రం, సముద్రపు ఒడ్డున ఇసుకలో సోఫా, ఆ సోఫాలో ముగ్గురు హీరోలు కూర్చుంటే.. కింద ఇసుకలో మరో హీరో కూర్చుని ఉన్నారు.



## 'అన్వేషి'ని ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను

విజయ్ ధరణ్ దాట్ల, సిమ్రాన్ గుప్తా, అనన్య నాగళ్ల హీరో హీరోయిన్లుగా రూపొందుతోన్న చిత్రం 'అన్వేషి'. అరుణ శ్రీ ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌పై వి.జె.ఖన్నా దర్శకత్వంలో టి.గణపతి రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీని నవంబర్ 17న రిలీజ్ చేస్తున్నారు. మంగళవారం జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో చిత్ర నిర్మాత టి.గణపతి రెడ్డి, దర్శకుడు వి.జె.ఖన్నా, హీరో విజయ్ ధరణ్ దాట్ల, హీరోయిన్ సిమ్రాన్ గుప్తాతో పాటు అజయ్ ఘోష్, నాగి పాల్గొన్నారు. ఇంకా అశ్విన్ బాబు, సోహైల్, చైతన్య రావు, సంపూర్ణేష్ బాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. హీరో అశ్విన్ బాబు మాట్లాడుతూ ''సాధారణంగా దర్శకుడిని కెప్టెన్ ఆఫ్ ది షిప్ అంటుంటారు. అయితే షిప్ లేకపోతే కెప్టెన్ ఉండరు. అలాంటి షిప్ ఎవరంటే నిర్మాతే. అన్వేషి సినిమా విషయానికి వస్తే గణపతి రెడ్డిగారు షిప్ అయితే, వి.జె.ఖన్నాగారు కెప్టెన్. ఇందులో యాక్ట్ చేసిన విజయ్, సిమ్రాన్ గుప్తా సహా నటీనటులు, సాంకేతిక నిపుణులకు అభినందనలు. నవంబర్ 17న అన్వేషి సినిమాను చూసి ప్రేక్షకులు ఆదరించాలని కోరుకుంటున్నాను. గణపతి రెడ్డిగారితో రాబోయే రోజుల్లో నేను కూడా సినిమా చేయబోతున్నాను. ప్యాషనేట్ ప్రొడ్యూసర్. అరుణశ్రీ బ్యానర్ మేకింగ్‌లో వారి టేస్ట్ తెలుస్తుంది. హారర్ కామెడీ జోనర్‌లో రాబోతున్న అన్వేషి ప్రేక్షకులను అలరిస్తుందని భావిస్తున్నాను'' అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.